RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 84 పేజీలు: 08 సోమవారం08 సెప్టెంబర్ 2025



# ఆకాశంలో అద్భుతం

ప్రజా గొంతుక డెస్క్ ఈసారి వచ్చిన చంద్ర గ్రహణం సంపూర్ణమైనది. అంతే కాదు ఇది ఈ దశాబ్దానికే అతి పొడవైనది, సుదీర్ఘమైనది. ఈ గ్రహణం ఏకంగా 82 నిముషాల పై దాటి ఉంటుంది. గ్రహణం ఈ రాత్రి రాత్రి 8:58 గంటలకు ప్రారంభమై సెప్టెంబర్ 8న తెల్లవారుజామున 2:25 గంటలకు ముగుస్తుంది. ఈ గ్రహణం దశాబ్దంలో అత్యంత పొడవైన వాటిలో ఒకటి, మొత్తం 82 నిమిషాలు ఉంటుంది మొత్తం సంఘటన ఐదు గంటలకు పైగా ఉంటుంది.అంతే కాదు ఇది చాలా దేశాలకు సుస్పష్టంగా కనిపిస్తుంది. భారత దేశం వాసులకు ఈ గ్రహణం బాగా ఈసారి కనిపిస్తుంది. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, బెంగళూరు వంటి నగరాలతో పాటు ఆసియా, ఆస్ట్రేలియా, తూర్పు ఆఫ్రికా, యూరప్‌లోని కొన్ని ప్రాంతాలతో సహా భారతదేశం అంతటా గ్రహణం స్పష్టంగా కనిపిస్తుంది అని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# రియల్ హీరో సోనూసూద్..

ప్రజా గొంతుక డెస్క్ కరోనా కష్టకాలంలో ఎంతో మందికి సహాయం చేసి 'రియల్ హీరో'గా పేరు తెచ్చుకున్న సోనూసూద్, ఇప్పుడు పంజాబ్ వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లారు. అమృత్‌సర్‌తో పాటు, బాఘ్‌పూర్, సుల్తాన్‌పూర్ లోధి, ఫిరోజ్‌పూర్ వంటి ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. వరదల్లో ఇళ్లు కోల్పోయిన నిరాశ్రయులను చూసి చలించిపోయిన సోనూసూద్, వారందరికీ కొత్త ఇళ్లను కట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ సహాయం కేవలం కొన్ని రోజుల్లో పూర్తయ్యే పని కాదని, పంజాబ్ కోలుకోవడానికి నెలల సమయం పడుతుందని ఆయన తెలిపారు.



## ప్రభుత్వంపై పోరాడేందుకు సిద్ధం




ప్రజా గొంతుక డెస్క్ మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకోను. అవసరమైతే ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధం. మునుగోడు కోసం ఎంత త్యాగమైనా చేస్తా. ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి హామీ ఇచ్చారు. ఆలస్యమైనా ఫర్వాలేదు.. ఎదురుచూస్తా' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర గొప్పది..



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదని, గజ్వేల్ జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు.బీఆర్ఎస్ హయాంలో జర్నలిస్టుల కోసం రూ.100 కోట్ల సంక్షేమ నిధి ఏర్పాటు చేశామన్నారు.

# బీసీ బిల్లుకు కేంద్రం అడ్డు



ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించిన తర్వాతే ఎన్నికలకు వెళతామని టీపీ సీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆలస్యమైనా సరే రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధిస్తామన్నారు. బీసీలకు అన్యా యం చేస్తున్న బీజేపీ బండారాన్ని బయటపెట్టి, రిజర్వేషన్లకు అడ్డుతగిలేవారి భరతం పట్టేందుకు ఈనెల 15న కామారెడ్డి లో రెండు లక్షల మందితో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

# దేశానికే ఆదర్శం తెలంగాణ ప్రభుత్వం

ప్రజా గొంతుక డెస్క్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈనెల 15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ డిక్లరేషన్ సభను ఏర్పాటు చేసేందుకు ఆదివారం జిల్లా కేంద్రంలోని శుభం కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సన్నాక సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీఇచ్చిన హామీ లో ప్రధానమైన బీసీ డిక్లరేషన్ పై అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. ఆ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ ఉందన్నారు. కేంద్రం బిల్లును పెండింగ్ లో పెట్టిన దానిని అసెంబ్లీలో తీర్మాణం ప్రకారం అమలు చేసి తీరుతామని అన్నారు. కేంద్రం బీసీలపట్ల ఉన్న వివక్షతను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి బీసీ డిక్లరేషన్ పై వివరణ ఇచ్చి ఈ నెల 15న నిర్వహించే బిసి డిక్లరేషన్ సమావేశానికి లక్షకు పైగా ప్రజలు అచ్చే విధంగా చూడాలన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పాస్ చేయగానే బిజెపి నాయకలకు ఏం మాట్లాడాలో తెలియకుండా పోయింది అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం08 సెప్టెంబర్ 2025



# వినాయకుడికి లడ్డు వేలం పాటలో

**2 లక్షల 12 వేలు రూపాయలకు దక్కించుకున్న రాజిరెడ్డి.**

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 7:మెదక్ జిల్లా. శివంపేట మండలం, నవాపేటలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి కి తొమ్మిది రోజులపాటు పూజలు చేశారు.లడ్డు వేలంపాటను రెడ్డి సంఘం నిర్వహించగా వరసగా వినాయకుడి లడ్డూను గ్రామానికి చెందిన రామారామ్ రాజిరెడ్డి వేలంపాటలో 2 లక్షల 12 వేల రూపాయలకు దక్కించుకున్నాడు.
వినాయకుడి లడ్డూను వేలంపాటలో కొనుగోలు చేయడం వల్ల వ్యవసాయంలో వ్యాపారంలో అధిక లాభాలు రావడం వలన ప్రతి సంవత్సరం లడ్డూను వేలంపాటలు దక్కించుకుంటున్నామని అన్నారు.
గ్రామ శివారులో ఉన్న పెద్ద చెరువులో వినాయకుడిని నిమజ్జనం చేశారు.



# వల్లాల బుజ్జమ్మ మృతి బాధాకరం

భువనగిరి సెప్టెంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధిభువనగిరి మండల పరిధిలోని వడాయిగూడెం బి ఆర్ ఎస్ పార్టీ అభిమాని వల్లాల బుజ్జమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైల్ల శేఖర్ రెడ్డి బుజ్జమ్మపార్థివ దేహం పైపూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందించిన

# మంత్రి లక్ష్మణ్ కుమార్





జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం-2025 సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జిల్లా స్థాయి అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మంత్రి గారు ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తారని తెలిపారు.కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పట్టభద్రుల యం ఎల్ సి అంజి రెడ్డి గారు, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు,బోధకులు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమర్జనం కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 07:మెదక్ జిల్లా. శివంపేట మండలం,పోతుల గూడా గ్రామంలోని బజరంగ్దళ్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమర్జనాన్ని ఘనంగా బతుకు శ్రద్ధలతో, ఆటపాటలతో, డీజే చప్పుళ్లతో, వైభవోపేతంగా నిర్వహించిన సభ్యులు. నిమజ్జన కార్యక్రమాన్ని చూడడానికి విచ్చేసిన గ్రామ ప్రజానీకానికి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పవన్ గౌడ్, రవి, కృష్ణ, ప్రశాంత్, వెంకటేష్, వినయ్, దుర్గేష్,నర్సింలు,బిక్షపతి భాను, ప్రశాంత్ పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం





జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి శ్రీ. రాజేషుని శ్రీనివాస్, ఐ ఎస్ ఐ ఎస్ బి జగిత్యాల గారు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ గారు దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాసు గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారి స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాలకు, అనాథలకు సేవ చేయాలనీ పిలుపునిచ్చారు. అంబేద్కర్ గారు ఆనాటి కాలంలో మహర్ కులంలో జన్మించిన వారిని అంటరానివారిగా ఎన్నో అవమానాలకు గురయ్యారు. తన కులంలో పుట్టిన ఎవరు చదువుకోలేదు. కానీ తండ్రి బ్రిటిష్ ఆర్మీలో పని చేస్తూ చదువు విలువ తెలుసుకొని కుమారుడి చదువుకు ప్రోత్సహించారు. కానీ పాఠశాలలో అవమానాలు ఎదురుకొన్నారు. బరోడా మహారాజ్ గారి ఆర్థిక సహాయంతో లండన్ వెళ్లి న్యాయ శాస్త్రంలో పట్టా పొందిన ఆయన బడుగు బలహీన, మైనార్టీ హక్కుల రక్షణ కోసం జీవితం దారపోశారు. రాజ్యాంగం రచన కమిటీ సభ్యులుగా వారి కృషి అనిర్వచనీయం.ఏ ఏ వి ఓ పి ఎ సంస్థ ద్వారా రక్త దానం, ఇతర సేవ కార్యక్రమలు చేపడుతున్నామని తెలిపారు. జగిత్యాల లో అనాథ శరణలయం నిర్వహిస్తున్నాం. వారి మంచి చెడులతో పాటు మరణంతరం అంతిమ సంస్కారాలు చేపడుతున్నట్లు తెలిపారు.విధి నిర్వహణలో శ్రీనివాస్ గారి సేవలకు గాను 2012 లో స్టేట్ పోలీస్ సేవ పథకం, 2019.. స్టేట్ పోలీస్ ఉత్తమ సేవ పథకం, 2025... ఇండియన్ పోలీస్ మెడల్ సెంట్రల్ గవర్నమెంట్ పథకాలు వరించాయని కార్యక్రమ నిర్వాహకులు నల్ల శ్యామ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మేనేని రవీందర్ రావు మనం జిల్లా స్థాపర్, కాయితి శ్రీమివాస్, ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి, తక్కళ్ల దేవయ్య ఎడిటర్ మట్టిపూలు, గంప రాజేంద,బొల్లం ప్రభాకర్, దాసరి లచ్చయ్య, పల్లె రవి, దాసండ్ల కమలాకర్, జవ్వాజి శంకర్, నల్ల సురేష్, కూర్మాచలం ఉమామహేష్, మల్లేపల్లి రాజేష్ ప్రవీణ్,ఉప్పులంచ శ్రీనివాస్ రిపోర్టర్ తెలంగాణ శక్తి, గోడ జాన్, మానేరు సురేష్ 6 టివి రిపోర్టర్, జైపాల్ రెడ్డి,సుంకరపల్లి అశోక్, పాంపట్టి శ్రీధర్, శివసాయి, వెంకటరమణ, తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.




# ఈ విద్యార్థుల గోస ఉన్నత అధికారులకు పట్టదా....?

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుబోనకల్ మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబా పూలే బీసీ హాస్టల్లో అంధకారంలో రోడ్డుపై రాత్రి భోజనం చేస్తున్న విద్యార్థులు( - బాయ్స్ హాస్టల్ బోనకల్ )విద్యార్థులకు భోజనం పెట్టేందుకు డైనింగ్ హాల్ ఉంది కానీ శనివారం రాత్రి హాస్టల్ మధ్యలో రోడ్డుపై చాలిచాలని వెలుతురులో భోజనం పెట్టిన వార్డెన్ విద్యార్థులు సంచరించే పరిసర ప్రాంతాల్లో అరకొర వీధి దీపాలు కనీస సౌకర్యాలు లేక దిన దినగండంగా నెట్టుకొస్తున్న విద్యార్థులు విద్యార్థుల సంరక్షణను గాలికొదిలేసి ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్న వార్డెన్ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన వారి ఇష్ట రీతిగా వ్యవహరిస్తూ పిల్లలకు అందవలసిన కనీస సౌకర్యాలు అందకుండా చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు ముఖ్యంగా బీసీ వెల్ఫేర్ ఆర్ సి ఓ స్పందించాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు.

# మౌలిక సదుపాయాలు కల్పిస్తా మంచిగా చదువుకోండి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో 62 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం పాఠశాల మొత్తం పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్యార్థినుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు, డార్మెటరీ హాల్స్, బాత్రూంలు, టాయిలెట్లు, ప్లే గ్రౌండ్ లాంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయా అని ఆరా తీశారు.పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్నాయని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి తరగతి గది,డార్మెటరీ హాల్ లను పరిశీలించి. విద్యార్థినుల సంఖ్యాకు సరిపడా అదనపు తరగతి గదుల నిర్మాణం, నూతన డార్మెటరీ హాల్స్ తో పాటు 12 మంది విద్యార్థినులకు ఒక్కో టాయిలెట్, బాత్రూమ్స్ చొప్పున ఉండేలా సరిపడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు.
కస్తూరిబా బాలికల పాఠశాల పరిసరాలని కలియ తిరుగుతూ ప్లే గ్రౌండ్ ఎలా ఉండాలి ఎటువైపు డార్మెటరీ హాల్స్,అదనపు తరగతి గదులు ఉండాలనే అంశం పై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ప్రభుత్వ విభాగానికి చెందిన ఇంజనీర్లు వేసిన ఇంజనీర్ ప్లానను పరిశీలించి. విద్యార్థునుల భవిష్యత్తు కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రెడీ చేయించి పనులు మొదలు పెడతామన్నారు.ఇప్పటికే తన వ్యక్తిగత ఇంజనీరింగ్ బృందంతో ఎటువంటి మౌలిక సదుపాయాలు అవసరం అనే విషయాలను స్వయంగా తెప్పించుకున్న ఎమ్మెల్యే ఆ వైపుగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నామన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల మౌలిక వ సతుల అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తి లేదన్నా ఆయన ఇప్పటికే మర్రిగూడెం కస్తూరిబాలో 1 కోటి 25 లక్షల రూపాయల సొంత నిధులతో 9 అదనపు తరగతి గదులు, 30 కి పైగా బాత్రూంలు, టాయిలెట్స్ నిర్మాణం తో పాటు సరిపడా ఆట స్థలాన్ని కూడా తయారు చేసి ఇస్తున్నామని గుర్తు చేశారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడానికి సాయ శక్తుల కృషి చేస్తున్నామన్నారు.
ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులతోపాటు కస్తూర్బా సిబ్బంది, సంబంధిత శాఖ ఇంజనీర్ లు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం ఎస్పీ అశోక్ కుమార్





జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో గత నెల 27వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు.జిల్లాలో 3500 పైగా గణేష్ మండపాల నుండి విగ్రహాలు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేయబడ్డాయిని నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖలు సహకారంతో సమన్వయంగా పనిచేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎస్పీ గారు అన్నారు.గడిచిన 11 రోజులపాటు 24 గంటలు పని చేసిన పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. అదేవిధంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్స్ సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు.జిల్లా ప్రజలు, మండపాల నిర్వాహకుల సహకారం వల్ల గణేష్ ఉత్సవాలు,నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ సాఫీగా ముగిసిందని ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో జరిగే పండుగలను ఇదే స్ఫూర్తితో జరుపుకోవాలని కోరారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఇటిక్యాల విద్యార్థినికి బంగారు పతకం




జగిత్యాల నియోజకవర్గం ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన ఉట్నూరి జాహ్నవి బంగారు పతకం సాధించింది. ఇటిక్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచగా ఇంటర్నేషనల్ సాహెూలిన్ కుంగుఫూ-బ్రుస్ మారిటల్ ఆర్ట్స్ అకాడమీ వారు బంగారు పతకం అందజేసి సత్కరించి ప్రశంస పత్రం అందజేశారు.ఈ సందర్భంగా చిన్న వయసులో కరాటే పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించి గ్రామానికి వన్నెతెచ్చిన జాహ్నవిని ప్రజా ప్రతినిధులు,నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ నగర్ బహదూర్ అలీ మక్తలో లడ్డూ వేలంపాట సందడి

51 వేల రూపాయలకు లడ్డూ జ్యోతి సౌండ్ ప్రొప్రైటర్ గణేష్ సొంతం



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 8 (ప్రజా గొంతుక)అంబేద్కర్ నగర్ బహదూర్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డు వేలంపాట ఉత్కంఠభరితంగా సాగింది. ప్రారంభం నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లడ్డును సొంతం చేసుకోవడంలో ఆసక్తి చూపించారు.గతేడాదికంటే ఈసారి పోటీ మరింత ఉత్సాహంగా జరగగా, చివరకు లడ్డు 51 వేల రూపాయల వద్ద జ్యోతి సౌండ్ ప్రొప్రైటర్ గణేష్ సొంతం చేసుకున్నారు.తొమ్మిది రోజులపాటు నిత్యపూజలు అందుకున్న ఘననాథుని లడ్డును సొంతం చేసుకోవడం తనకు వరమని, ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని గణేష్ ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారి ప్రసాదాన్ని పొందడమే తన కోరిక అని, అది నెరవేరడం హృదయపూర్వక ఆనందంగా ఉందని తెలిపారు.వేలంపాట కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## నూతన పామాయిల్ ఫ్యాక్టరి నిర్మాణ పనులు పరిశీలించిన. డాక్టర్ మట్టా దయానంద్ :.







.సత్తుపల్లి సెప్టెంబర్ 7, ప్రజా గొంతుక న్యూస్ : నూతన పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పరిశీలించిన. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.వేంసూరు మండలం. కల్లూరుగూడెం గ్రామం లో, కల్లూరుగూడెం గ్రామం లో, నూతన పామాయిల్ ఫ్యాక్టరి నిర్మాణ పనులు పరిశీలించిన. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అనంతరం ఫ్యాక్టరీ కాంట్రాక్టర్ తో మరియు ఇంజనిర్ తో, సంబంధిత అధికారులతో నిర్మాణం పనులు వివరాలు, అడిగి తెలుసుకున్నారు కాంట్రాక్టర్ తో కల్లూరుగూడెం మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల వారికీ రోజు వారి పని ఉపాధి కల్పించాలి అని సూచించిన. డాక్టర్ మట్టా దయానంద్.ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,సీనియర్%ఎ% నాయకులు ఇమ్మనేని ప్రసాద్ రావు, వెంకటేశ్వరరావు, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## బారసాల వేడుకలో, పాల్గొన్న డాక్టర్,ఎమ్మెల్యే






సత్తుపల్లి సెప్టెంబర్ 7, ప్రజా గొంతుక న్యూస్:. బారసాలకార్యక్రమం లో,చిన్నారిని ఆశీర్వదించిన. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.సత్తుపల్లి పట్టణం. తోట వెంకట్రావు విధి లో, కాకర్లపల్లి రోడ్ హరివిల్లు సత్యనారాయణ, హరివిల్లు రమణ , ముద్దుల మనవరాలు బారసాల వేడుక కార్యక్రమం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన. ఎమ్మెల్యే రాగమయి దయానంద్.

ఈ కార్యక్రమం లో, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాల రాణి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు కమల్ పాషా, సుదీర్,సుజాత,హారిక, సత్తుపల్లి పట్టణ,మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- మహేశ్వరం పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో అచ్చంపేట ఎస్ఏవి గుప్తా ఉన్నత పాఠశాల 1995%-%96 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ 30 ఏళ్ల ఆత్మీయ సమ్మేళనంను ఆనందంగా నిర్వహించారు.

మూడు దశాబ్దాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని, ఒకరినొకరు ఆనందంగా పలకరించుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన వారు తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు, భవిష్యత్తులో పేద ప్రతిభావంతులైన విద్యార్థులకు సహాయం చేయాలని నిర్ణయించారు.తమకు విద్యా బాట చూపిన గురువులను సన్మానిస్తూ, వారికి శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆట పాటలతో ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, గణేష్, వెంకటేశ్వర శర్మ, శ్రీనివాస్ రెడ్డి, సీతా జానకి, ఇశ్రాత్ బేగం, రఘువీర్ పాల్గొన్నారు. పూర్వ విద్యార్థి సంఘం ప్రతినిధులు రాఘవేందర్, కోట కిషోర్, రమాదేవి, కస్ప కిషోర్, ఖాలీద్ పాషా, పోల శ్రీనివాసులు, సుధారాణి, సునీత, కృష్ణ తదితరులు సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేశారు.




## బారసాల వేడుకలో, పాల్గొన్న డాక్టర్,ఎమ్మెల్యే

: సత్తుపల్లి సెప్టెంబర్ 7, ప్రజా గొంతుక న్యూస్:. బారసాల కార్యక్రమం లో,చిన్నారిని ఆశీర్వదించిన. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.సత్తుపల్లి పట్టణం. తోట వెంకట్రావు విధి లో, కాకర్లపల్లి రోడ్ హరివిల్లు సత్యనారాయణ, హరివిల్లు రమణ , ముద్దుల మనవరాలు బారసాల వేడుక కార్యక్రమం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన. ఎమ్మెల్యే రాగమయి దయానంద్.

ఈ కార్యక్రమం లో, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాల రాణి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు కమల్ పాషా, సుదీర్,సుజాత,హారిక, సత్తుపల్లి పట్టణ,మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



## దరఖాస్తు చేసి నెలలు గడిచినా, అందని,నూతన రేషన్ కార్డుల యాడ్ంగ్ అప్రూవల్: మల్లూరి చంద్రశేఖర్.

సత్తుపల్లి సెప్టెంబర్ 7, ప్రజా గొంతుక న్యూస్ : రేషన్ కార్డులలో పేర్లు యాడింగ్ అప్రూవల్ ఇవ్వకుంటే పోరాటమే,మూడేళ్లు గడిచిన అందని ఆసరా పింఛనులు.ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుందని సీపీఎం వేంసూరు మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో కొండ్రు శ్రీను అధ్యక్షతన జరిగిన సీపీఎం శాఖ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

రేషన్ కార్డులలో నూతన పేర్లు యాడ్ కోసం దరఖాస్తు చేసి నెలలు గడిచినా జిల్లా అధికారులు అప్రూవల్ ఇవ్వడం లేదని ఇవ్వకుంటే పోరాటం చేస్తామన్నారు.అంతే కాకుండా మూడేళ్ళు నుండి వృద్ధులు,వికలాంగులు,వితంతువులు నూతన ఆసరా పింఛను ల కొరకు దరఖాస్తులు చేసి ఎదురు చూస్తున్న మంజూరు చేసిన పాపాన పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సీసీ రోడ్లు,సైడ్ డ్రైన్ లు లేక గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయక పల్లెల్లో దోమలు స్వైర్య విహారం చేస్తున్నాయని పారిశుధ్యం పడకేసిందనీ దీంతో ప్రజలు అనారోగ్యాలకు గురై జేబులు ఖాళీ చేసుకుంటున్నారని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు మంజూరు చేయాలని,ఎల్ 1,2 కేటగిరీలో ఉన్న వారందరికీ తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో: శాఖ కార్యదర్శి దొడ్డి సత్యనారాయణ,కేవిఆర్ లు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం08 సెప్టెంబర్ 2025

# అప్పారెడ్డిగూడలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం





షాద్ నగర్, సెప్టెంబర్ 8 (ప్రజా గొంతుక)రాష్ట్రం అప్పుల బారిన పడినా పేదల సంక్షేమ పథకాలను కొనసాగించడంలో ఎలాంటి వెనుకడుగు ఉండదని మంత్రులు స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం అప్పారెడ్డిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.



**“బీఆర్ఎస్ పాలనలో అప్పుల పాలైన రాష్ట్రం” : మంత్రి వాకిటి శ్రీహరి**

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల బారిన పడిందని, పేదలకు ఇల్లు కట్టిస్తామని మాయ చూపారని మండిపడ్డారు. పేదలకు ఇల్లు ఇస్తే లాభం లేదనే కారణంతో దానిని పట్టించుకోలేదని, కానీ కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్ల రూపాయల కమిషన్‌లు దోచుకున్నారని విమర్శించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి షాద్‌నగర్ ప్రాంతానికి సాగు, తాగు నీరు అందించబోతున్నారని హామీ ఇచ్చారు.

**“పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం” : మంత్రి జూపల్లి కృష్ణారావు**

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నా, పేదలకు ఇళ్లు ఇవ్వాలనే వాగ్దానాన్ని కాంగ్రెస్ నిలబెట్టుకుంటోందన్నారు. గత 64 ఏళ్లలో వచ్చిన ముఖ్యమంత్రులు చేసిన అప్పు కంటే, కేసీఆర్ పదేళ్లలో పదింతలు అప్పు చేసి రాష్ట్రాన్ని భారమయ్యాడని విమర్శించారు.

అన్ని అప్పులు చేసినా కనీసం పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయలేదని, కేసీఆర్ అవినీతిని ఆయన సొంత కూతురే బయటపెట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకు 6,500 కోట్లు వడ్డీ కడుతున్నా పేదల సంక్షేమం కోసం వెనుకడుగు వేయబోమన్నారు.

**“4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం” : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గృహప్రవేశం చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందిస్తామని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ దశాబ్దం పాటు పేదలకు సొల్లు మాటలు చెప్పి మోసం చేసిందని, ఒక్కో సంవత్సరం ఒక లక్ష ఇళ్లు కట్టించినా ఇల్లు లేని పేదలు ఉండరని అన్నారు. బీఆర్ఎస్ 10 ఏళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడున్నర లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని వివరించారు.

**“ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటాం” : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అప్పారెడ్డిగూడలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం జరగడం తనకు గర్వకారణమని తెలిపారు. పేదలకు ఇల్లు అంటే జీవనాధారమని, అలాంటి ఆస్తిని అందించగలగడం కాంగ్రెస్ ప్రభుత్వ పెద్ద విజయం అని అన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబం ఆత్మగౌరవంతో బతికేలా చేయడమే లక్ష్యమని, నందిగామ మండలంతో పాటు షాద్‌నగర్ నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# భూమికి రైతుకు మధ్య అనుబంధం విడదీయలేనిది



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ఇటీవల త్రిబుల్ ఆర్ దక్షిణ భాగం అలైన్మెంట్ ను ప్రభుత్వం సూత్రప్రాయంగా ప్రకటించిన నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ నుండి మొదలవుతున్న త్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో భూములు కోల్పోతున్న రైతులు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని నారాయణపురం మండల కేంద్రంలో కలిశారు.ఓ ఆర్ ఆర్ నుండి త్రిబుల్ ఆర్ మధ్యలో ఉండాల్సిన దూరము ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా సెట్ చేశారని, చౌటుప్పల్ మునుగోడు నియోజకవర్గానికి వచ్చేసరికి ఆ రెండు రహదారుల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి అలైన్మెంట్ ఫైనల్ చేస్తున్నారని.వేరే చోట ఎంత దూరమైతే ఉన్నదో ఇక్కడ కూడా అంత దూరంలోనే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని రాజ్ గోపాల్ రెడ్డి కి విన్నవించారు. చౌటుప్పల్ పట్టణంలో ఉన్న ప్రముఖ పరిశ్రమలకు లాభం చేకూర్చడానికే అలైన్మెంట్ మార్చారని విమర్శించారు. పరిశ్రమల యాజమాన్యాలకు మేలు చేయడానికి వందల మంది రైతుల వ్యవసాయ భూములు కోల్పోతున్నమని ఆవేదన చెందారు.త్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో మునుగోడు నియోజకవర్గం నుండి అత్యధికంగా రైతులు నిర్వాసితులవుతున్నారని , నేను కూడా రైతు కుటుంబం నుండి వచ్చానని రైతులు పడుతున్న కష్టాన్ని కనులారా చూశానని భూమికి రైతుకు మధ్య ఒక భావోద్వేగా అనుబంధం ఉంటుందని అన్నారు.త్రిబుల్ ఆర్ ఉత్తర భాగం అలైన్మెంట్ ను టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఫైనల్ చేశారని.ఉత్తర భాగంలో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు.దక్షిణభాగం అలైన్మెంట్ ప్రకటించే సందర్భంలో ఈ అలైన్మెంట్లో భూములు కోల్పోతున్న సంబంధిత శాసనసభ్యుల కు సమాచారం అందించి వారి సలహాలు సూచనలు తీసుకుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు.



అలైన్మెంట్ ప్రకటన మీలాగే నేను కూడా పేపర్లో చూశానని చెప్పారు. నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంలో ఉన్న కేంద్ర మంత్రి గట్కరి తో కూడా మాట్లాడతానని హామీ ఇచ్చారు.మీకు న్యాయం జరిగేంతవరకు శాసన సభ్యునిగా మీతో పాటు కలిసి పోరాడుతానని తెలిపారు.ఎమ్మెల్యే ని కలిసిన వారిలో నారాయణపూర్ మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు, గట్టుప్పల్ మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు ఉన్నారు



# ఘనంగా వినాయక శోభా యాత్ర

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండల కేంద్రం లో గొల్లపల్లి యూత్ లోకల్ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయక శోభా యాత్ర తొమ్మిది రోజులు అత్యంత భక్తి శ్రద్ధల తో నియమ నిష్ఠలతో పూజించిన వినాయకున్ని పదవ రోజు అతి సుందరంగా ముస్తాబు చేసి అట పాటల తో చిన్న పెద్ద అడా మగ అందరూ కలిసి ఎంతో ఘనంగా నిమజ్జనం చేసారు. ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు రఘుపతి. కుమార్. వంశీ. తిరుపతి. నిశాంత్. అంజి పటేల్. రమేష్ తదితరులు పాల్గొన్నారు




# రాజీవ్ గృహకల్పలో సంక్షేమ సంఘం ఎన్నికలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 07 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలో స్థానిక సంక్షేమ సంఘం ఎన్నికల నగార మోగింది. అందులో భాగంగా ఈ నెల 7,8 తేదీల్లో నామినేషన్ల దాఖలు,9వ తేది నామినేషన్ల ఉపసంహరణ, 14వ తేదీన ఎన్నికల ప్రక్రియ గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుంది. అందులో భాగంగా సంక్షేమ సంఘం ఎన్నికలకు సంబంధించి ఆదివారం నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. భాగంగా ఆదివారం స్థానిక నివాసి తల్లోజు శ్రీనివాస్ ఆచారి అధ్యక్ష పదవికి,లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్లు దాఖలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంక్షేమ సంఘం ఎన్నికల్లో స్థానిక కాలనీ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధానంగా రాజీవ్ గృహకల్ప సముదాయంలో చాలకాలంగా నెలకొన్న నీటి సమస్యను పరిష్కారించి ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.నెలరోజుల్లోపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.దాంతో పాటు కాలనిలో నెలకొన్న డ్రైనేజీ, విద్యుత్ వీధిదీపాల సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని అన్నారు. అంతేకాకుండా ఆలయాల అభివృద్ధి, ఆర్టీసీ బస్సు సౌకర్యం కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ ఇచ్చిన హామీలను ఆరు నెలల్లోపు పరిష్కరించని యెడల స్వచ్ఛందంగా అధ్యక్ష్య, కార్యదర్శుల పదవికి రాజీనామా చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. కాబట్టి నమ్మకంతో తమ క్యార్డర్ ని గెలిపించాలని కాలనీ ప్రజలను అభ్యర్థించారు.

# కన్నులపండుగ గా సాగిన లడ్డు వేలంపాట.



సత్తుపల్లి సెప్టెంబర్ 7, ప్రజా గొంతుక న్యూస్ :వైభవం గా సాగిన శివసాయినగర్ గణేష్ శోభయాత్ర.కన్నులపండుగ గా సాగిన లడ్డు వేలంపాట. సత్తుపల్లి పట్టణం కాకర్లపల్లి రోడ్ నందు గల శివసాయినగర్ లో కొలువై ఉన్న గణేష్ శోభాయాత్ర శివసాయినగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నా పెద్దా అందరూ పాల్గోని నృత్యాలతో అలరిస్తూ మిఠాయిలు మరియు ప్రసాదములు పంచుకోగా నవరాత్రులు కొలువైన గణనాథుడు ప్రతి ఇంటికి వెళ్ళి దర్శనమివ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఎంతో భక్తి శ్రద్ధలతో గణనాథుని యొక్క ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు,దాతలు, యువకులు, భక్తులు, శివసాయినగర్ ప్రజలంతా పాల్గొన్నారు. నవరాత్రులు గణేష్ చేతిలో కొలువైన లడ్డూలను వేలంపాట ద్వారా శివసాయినగర్ ప్రజలు అందుకున్నారు. 11 కిలోల లడ్డు ప్రసాదాన్ని శివసాయినగర్ కాలనీకి చెందిన మట్టెల. వరలక్ష్మి స్వామి వారికి వితరణగా అందించారు. ఈ లడ్డు ప్రసాదమును శివసాయినగర్ కాలనీకి చెందిన మరీదు రాము, గోపి, సందీప్ లు కలసి 27 వేల రూపాయలకు వేలంలో పాడి గెలుచుచుకున్నారు,అలాగే మూడు కిలోల లడ్డు ప్రసాదమును బన్నీ కుటుంబము గణపతికి అందించగా దానిని దారా లక్ష్మణ్ ,కాపాలి సెల్ పాయింట్,9500 రూపాయలకు పాడి గెలుచుకున్నారు, దానితోపాటు హుండీ వేలం కూడా కాపాలి లక్షణ్ 8500 కు గెలుచుకున్నారు. రెండు కిలోల లడ్డు ప్రసాదంను కోటగిరి.సాయిపవన్ కుటుంబము అందించగా 9500 కు శివసాయినగర్ కాలనీకి చెందిన తాండ్ర ప్రవీణ్,సింధు దంపతులు గెలుచుకున్నారు. అలాగే ఒక కిలో లడ్డు ప్రసాదమును తాండ్ర.సింధు కుటుంబము నుండి అందించగా దానిని బిందు కుటుంబము 6600 కు పాడి గెలుచుకున్నారు.వేలం పాట అనంతరం గణేశుని శోభాయాత్ర శివసాయినగర్ కాలనీ అంతా నృత్యాలతో పాటలతో ఆనందంగా సాగింది ఈ కార్యక్రమంలో శివ సాయి నగర్ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం తామర చెరువు వద్ద విఘ్నేశుడు గంగమ్మ ఒడికి చేరడంతో నిమజ్జన కార్యక్రమం ముగిసింది.



# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ కీ పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి తాటిపాముల శివ కృష్ణ గౌడ్ దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్,చింకని మల్లేశం యాదవ్ ఉడుగు వెంకటేశం గౌడ్ ఉబ్బు బుచ్చయ్య కట్ట కృష్ణ నూనె సహదేవ్ పొట్ట బతిని బాలరత్నం పర్నే శ్రీనివాసరెడ్డి పబ్బతి శేఖర్ గౌడ్ లాగ్గాని పాండు గౌడ్ మెలిగే వెంకటేశం ,మునగాల ఉపేందర్ రెడ్డి కడవేరు పండు ఎల్లంకీ పండు వెంకట్ రెడ్డి భాస్కర్ రవీందర్ శ్రీనివాస్ మల్లేష్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు .దేశ ప్రజలకు దీపావళి కానుకగా జి ఎస్ టీ ట్యాక్స్ తగ్గించారు, ప్రకటన విడుదల చేశారు. హిస్టారిక్ దీపావళి గిఫ్ట్ ఫర్ నేషన్ప్రతిరోజు వాడే వస్తువులు పైహెయిర్ ఆయిల్,షాంపు టూత్ పేస్ట్ సోప్స్షేవింగ్ ఎలక్ట్రికల్ ఐటమ్స్:ఎయిర్ కండిషన్స్ జనరేషన్ ఆఫ్ జీ ఎస్ టి పేరుతో దేశ ప్రజల కు దీపావళి కానుకగా ప్రధాని మోదీ ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం పట్ల దేశ ప్రజలు అభినందనలు తెలపాలని అశోక్ అన్నారు.

## శ్రీకాంతాచారి విగ్రహా ఏర్పాటుకు

# సన్నాహక సమావేశం



సత్తుపల్లి సెప్టెంబర్, 7, ప్రజా గొంతుకు న్యూస్ :జాతీయ బీసీ సంక్షేమ సంఘం. ఆధ్వర్యంలో సత్తుపల్లి కేంద్రంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహా ఏర్పాటుకు ఆదివారం నాడు ఆ సంఘ కార్యాలయంలో వివిధ సంఘాల నాయకులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ%శీ% లో పలు సంఘాల నాయకులు వారి అభిప్రాయాలను తెలిపారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ ఏర్పాట్లుకు అన్ని విధాలుగా సహకరిస్తున్న గౌరవ శాసనసభ్యులు డా మట్టా రాగమయి దయానంద్ గారికి ధన్యవాదలు తెలిపారు. ఈరోజు సమావేశంలో విగ్రహా నిర్మాణ ఏర్పాట్లు, జన సమీకరణ, అతిధులుగా ఎవరెవరిని పిలవాలి అనే అనేకమైన అంశాల మీద చర్చ జరిగిందని సెప్టెంబర్ నెల చివరి కల్లా విగ్రహా నిర్మాణం పనులను పూర్తిచేసుకుని, అక్టోబర్ మొదటి వారంలో మరొక సమావేశాన్ని ఏర్పాటు చేసి, విగ్రహా ఆవిష్కరణ తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో విశ్వబ్రాహ్మణ సంఘం నుంచి డి. ఎన్ చారి, తూముల నాగాచారి,బీసీ సంఘం నుంచి దుస్సా వెంకటేశ్వర్లు, తేళ్ళ రమేష్,మల్లెలి శ్రీనివాస్, ప్రసాద్,సృజన సాహితీ సమైక్య బాధ్యలు రామకృష్ణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన్ రాజు,జాగృతి సాగర్ ,సిపిఐ(%ఎశ్రీ%) శరత్,రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం,పద్మశాలి సంఘం జిల్లా నాయకులు గద్దె వెంకటరామయ్య సింగరేణి ఏఐటీయూసీ నాయకులు ఉపేంద్ర చారి,కాగితపు వెంకటేశ్వరరావుతో ,లక్ష్మ చారి, మోహన చారి ,అనొతోజు కోటేశ్వరరావు తో పాట్టుగా వివిధ సంఘలా నాయకులు పాల్గొన్నారు.

# శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి గాంధీ పార్క్ ఆవరణలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద ఆదివారం రోజున మధ్యాహ్నం అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. శివాజీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ గణేష్ మండపం వద్ద వినాయకునికి చివరి రోజు ఘనంగా పూజలు నిర్వహించి తదనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. తదుపరి వినాయక నిమజ్జన కార్యక్రమం చేశారు.చౌటుప్పల్ పురవీధుల గుండా వినాయక ఊరేగింపు చేసి నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ కమిటీ అధ్యక్షుడు గుజ్జుల సురేందర్ రెడ్డి వినాయక ఉత్సా కమిటీ అధ్యక్షులు బత్తుల శ్రీశైలం గౌడ్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాసరెడ్డి మాజీ గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్ గౌడ్ మంచికంటే భాస్కర్ గుప్తా డాకోజీ లక్ష్మీనారాయణ తాడూరి పరమేష్ రామాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ఊడుగు వెంకటేష్ గౌడ్ కాసుల వెంకటేశం రాజాపేట అశోక్ గౌడ్ డాక్టర్ మంచికంటే వెంకటేశ్వర్లు కాట్రగడ్డ శ్రీనివాస్ పోలోజు భాస్కరాచారి బొడ్డు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రాథమిక విద్యను బలోపేతం చెయ్యాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :- నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలేజీలో ఎస్జిటియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,

ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం అత్యవసరమని, అందుకోసం ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి వెంటనే వాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లా వ్యాప్తంగా ఇటీవల ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.అదే సందర్భంలో ఎస్జిటియు జిల్లా నూతన జిల్లా అధ్యక్షుడిగా టి. రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్,నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి,రాజేష్,సతీష్,రాజేందర్ రెడ్డి, వెంకటేశ్వర శెట్టి,వనజ,చేతన ప్రియతో పాటు అనేక మంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# వంగవీడు లో రేషన్ షాపు ను ప్రారంభించిన తాహసిల్దార్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీ నందు దర్శి కిరణ్ ఇంటి వద్ద రేషన్ షాపు ను ప్రారంభించిన మధిర మండల తాహసిల్దార్ ఆర్ రాంబాబు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ తో కలిసి వంగవీడు గ్రామంలో రేషన్ షాప్ ప్రారంభించారు. అలాగే లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోఐలూరి సత్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు మదిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ దుంప వెంకటేశ్వరావు రెడ్డి ఓబుల లక్ష్మారెడ్డి.మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్ల దర్శి కృష్ణ.కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రమకు తగిన గుర్తింపు ఎల్లప్పుడూ ఉంటుంది.. ఎఫ్ ఆర్ సి గౌరవాధ్యక్షుడు బెజవాడ రవిబాబు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర ఇండోర్ స్టేడియంలో ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ ( ఎఫ్ ఆర్ సి) ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులుగా ఎంపికైన వై ప్రభాకర్ సుగ్గల రామకృష్ణారావులకు ఘనసన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎఫ్ఆర్సి గౌరవాధ్యక్షులు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ రవి మాట్లాడుతూ మధిర మండల విద్యారంగానికి విశేష సేవలు అందించిన ఎంఈఓ వై ప్రభాకర్ పాఠశాలతో పాటు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఎస్ రామకృష్ణారావుల సేవలు కొనియాడారు.నిరంతర శ్రమ అంకితభావం ఉన్నట్లయితే ఎంతటి కఠిన లక్ష్యం అయినా సులువుగా చేరుకోవచ్చని తెలిపారు.ఎఫ్ఆర్సి కమిటీ సభ్యులు ఇరువురికి ఒకేసారి జిల్లాస్థాయి అవార్డులు రావడం ఎఫ్ఆర్సికే గర్వకారణంగా పేర్కొన్నారు.అనంతరం ఇండోర్ స్టేడియం నిర్వాహకులు వై చిన్ని మాట్లాడుతూ మధిరలో ఇండోర్ స్టేడియం తీసుకొని రావడంలో ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ కీలక పాత్ర వహించిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ గతంలో టీవీఎమ్ ఉన్నత పాఠశాలలో షటిల్ కోర్ట్ నందు పాల్గొన్న ఎఫ్ ఆర్ సి క్రీడాకారులందరూ తిరిగి ఇండోర్ స్టేడియంకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ జిల్లాస్థాయి అవార్డులు సాధించిన ప్రభాకర్ రామకృష్ణలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.అనంతరం ఎఫ్ ఆర్ సి మెంబెర్స్ ఆధ్వర్యంలో ఎంఈఓ వై ప్రభాకర్ కు ఉపాధ్యాయులు రామకృష్ణలకు ఘన సన్మానం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్సి సభ్యులు, ఉపాధ్యాయులు వీరయ్య ఎమ్మెస్సార్ వినయ్ రాకేష్ శ్రీధర్ రెడ్డి లక్ష్మణ్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా ప్రజా సదస్సును జయప్రదం చేయండి

ఎండి పాషా, గోశిక కరుణాకర్. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ వీర తెలంగాణ సాయుధ రైతన్న పోరాటం ప్రజా విజయాలు, వాస్తవాలు. వక్రీకరణలు. మీద 9 వ తేదీన భువనగిరిలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా ప్రజా సదస్సును జయప్రదం చేయాలని పత్రిక ప్రకటన ద్వారా కోరడం జరిగింది. నిజాం నిరంకుశ పాలన, జమీందార్, భూస్వాముల ఆగడాల ను సహించని సామాన్యులు, రైతులు, కష్టజీవులు కమ్యూనిస్టుల నాయకత్వంలో తిరుగుబాటు జెండా ఎగురవేసి తుద ముట్టించిన వీరోచిత సాయుధ పోరాటమే వీర తెలంగాణ పోరాటం. కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన గొరిల్లా యుద్ధం తంత్రంలో మూడు వేలకు పైగా గ్రామాలు విముక్తి అయ్యాయి. 10 లక్షల ఎకరాల భూమి పేదలకు స్వాధీనంలోకి వచ్చింది. రక్షిత కౌలు దారి చట్టాన్ని సాధించిన కమ్యూనిస్టులు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వర్గ సామాజిక పోరాటాలు బహుముఖ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజా చైతన్యాన్ని పెంచే క్రమం కొనసాగిస్తూనే ఉన్నామని అన్నారు. కానీ ఎలాంటి త్యాగ చరిత లేని, పోరాటం వారసత్వం లేని ప్రజా అభ్యుదయం లేని మతోన్మాద అవకాశవాద రాజకీయాలకు తెరలేపిన బిజెపి, ప్రజలు నిర్మించిన చరిత్రను వక్రీకరించి, సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. ఈ తరుణంలో వీర తెలంగాణ సైదులు రైతంగ పోరాటం ప్రజా విజయాలు వాస్తవాలు వక్రీకరణలు సిపిఎం పార్టీ జిల్లా ప్రజా సదస్సును జయప్రదం చేయాలని కోరారు.







# మెగా హెల్త్ క్యాంపుతో జర్నలిస్టు కుటుంబాలకు మేలు

టీయూడబ్ల్యూజే ఐజేయూ డివిజన్ అధ్యక్షుడు రేసోజు సాయిబాబుప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు ఈ నెల 10న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరగనుంది.ఈ సందర్భంగా అచ్చంపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీయూడబ్ల్యూజే డివిజన్ అధ్యక్షుడు రేసోజు సాయిబాబు, కార్యదర్శి కొండపల్లి వెంకటయ్య మాట్లాడుతూ %-% జర్నలిస్టు కుటుంబాలకు వైద్య భరోసా కల్పించాలనే లక్ష్యంతో, హైదరాబాద్ మలక్‌పేట యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఈ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ హెల్త్ క్యాంపులో కార్డియాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గైనకాలజీ, జనరల్ మెడిసిన్ సహా బిపి, షుగర్ వంటి పలు పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే ఉచిత మందులు కూడా అందజేయబడతాయి.జర్నలిస్టులు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి కారణమైన రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సమావేశంలో జిల్లా, డివిజన్ స్థాయి పలు నాయకులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పూజారి సాంబయ్య గౌడ్ కు కాంగ్రెస్ నాయకుల నివాళి

ప్రజా గొంతుక ప్రతినిధి /పరకాల సెప్టెంబర్ 7 :హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూజారి సాంబయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదిన కర్మ ఆదివారం డిపిఆర్ గార్డెన్స్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి మరియు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి మాట్లాడుతూ సాంబయ్య గౌడ్ అందరితో సన్నిహితంగా ఉండేవారని వారు ఎక్కడున్నా తన ఆత్మ శాంతి చేకూరాలన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి,మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదమల్ల కిషోర్, నల్లబోలా కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం08 సెప్టెంబర్ 2025

# త్వరలో జరగబోయే స్థానిక ఎలక్షన్లో బిజెపి సత్తా చాటాలన్న ఆవుల శ్రీనివాస్ యాదవ్





తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి ప్రచారం లో భాగంగా ఈరోజు తరిగొప్పుల మండలం లోని అంక్షాపూర్ లో ప్రచారం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి మండల్ సంయోజక్ దండ్యాల బిక్షపతి రెడ్డి మండల అధ్యక్షులుఆవుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, ప్రజలకు వివరిస్తూ దేశం మరింత అభివృద్ధి పదంలో నడవాలంటే నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వంతోటే సాధ్యమన్నారు త్వరలోజరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి ,మండల ఉపాధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు జీల సతీష్ యాదవ్, యువ మోర్చా నాయకులు రాజు యాదవ్, సంపత్ యాదవ్, అనిల్ నాయక్ ,నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దత్తాత్రేయస్వామిని దర్శించుకున్న ప్రజా గొంతుక రిపోర్టర్.

శివంపేట మండల ప్రజా గొంతుక రిపోర్టర్, సానే ఆనంద్ మరియు మిత్ర బృందం.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 7:మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన ప్రజా గొంతుక రిపోర్టర్ సానే ఆనంద్ పుట్టినరోజు ఆదివారం సందర్భంగా గానుగాపూర్ దత్తాత్రేయ స్వామిని దర్శించుకోని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. వారితోపాటు మిత్రబృందం దత్తు, బాలరాజ్, ఉమా మహేష్,నర్సింలు, తదితరులు ఉన్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి వారి అనుగ్రహంతో శివంపేట గ్రామ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో, సిరి సంపదలతో దినదినాభివృద్ధిగా శివంపేట గ్రామం మరియు మండల అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించడం జరిగింది.ఖ



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 7)ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం జిల్లాలోని పాపన్నపేట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను పరిశీలించారు. .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# జాతీయ మానవ హక్కుల మండల కమిటీ ఎన్నిక

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 07 సెప్టెంబర్ 2025.రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్ ఆధ్వర్యంలో, మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. 1.కమిటీ మండల అధ్యక్షులుగా మంద నరేష్2.ఉపాధ్యక్షులుగా అలువల కళ్యాణి ,3.ప్రధాన కార్యదర్శి నూనె తిలక్4.మండల అధికార ప్రతినిధి భూక్యా రాజు 5.సోషల్ మీడియా ఇంచార్జ్ మొగ్రి .సంతోష్ 6.కమిటీ సభ్యులుగా బాదావత్ చందర్7.కె శివ 8.బాదావత్ సురేష్ లను ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకం తో నన్ను మండల అధ్యక్షుడు గా నియమించిన రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీ మరియు మండల కమిటీ సభ్యులకి ధన్యవాదాలు తెలుపుతు అలాగే సమాజం లో అవినీతి అక్రమాల కు తావు లేకుండా ప్రజా సమస్యల పై తన వంతు కృషి చేస్తానని తెలపడం జరిగింది.



# శంషాబాద్ ఏకే టౌన్‌షిప్‌లో

## వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగింపు

5.54 లక్షలకు లడ్డూ సొంతం చేసుకున్న షేక్ భాషా శంషాబాద్, సెప్టెంబర్ 8 (ప్రజా గొంతుక):శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అబ్దుల్ కలాం టౌన్‌షిప్ (ఏకే టౌన్‌షిప్) కాలనీలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలతో వైభవంగా నిర్వహించిన ఉత్సవాల్లో చివరి రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వినాయకుడి లడ్డూని వేలంపాటకు పెట్టగా పోటీగా బిడ్డింగ్ సాగింది. చివరికి ఎస్‌బీఎం టైల్స్ %ఽ% మార్బుల్స్ అధినేత షేక్ భాషా కులమతాలకు అతీతంగా పాల్గొని రూ. 5,54,000 చెల్లించి లడ్డూను సొంతం చేసుకున్నారు.తరువాత మాట్లాడుతూ ఆయన, “అబ్దుల్ కలాం టౌన్‌షిప్‌లో హిందూ, ముస్లిం, క్రైస్తవులతో పాటు అన్ని మతాలవారు ఐక్యంగా అన్ని పండుగలను కలిసి జరుపుకుంటున్నారు. నేను శంషాబాద్‌లో గత 20 ఏళ్లుగా వ్యాపారం చేస్తూ ఇక్కడే స్థిరపడ్డాను. ఈ పండుగలో పాల్గొనడం ఆనందంగా ఉంది. వినాయకుడి ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు.వేలంపాట అనంతరం వినాయకుడిని భక్తి బజనల మధ్య, బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నందిగామ ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్పై దాడిని ఖండిస్తున్నాం

టిఏజేఎఫ్ సభ్యుడు సద్దాం హుస్సేన్ ప్రజాగొంతుక పాపన్నపేట సెప్టెంబర్ 7)నందిగామ మండలంలో ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ సందీప్పై జరిగిన దాడిని టి ఏ జె ఎఫ్ సభ్యుడు సద్దాం హుస్సేన్ ఖండించారు, “జర్నలిస్టులపై దాడులు చేయడం సరైనది కాదు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సందీప్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి దాడులు చేయడం అసహ్యకరమైనది”. వారు మరోసారి పేర్కొన్నారు, “ఏవైనా సమస్యలు ఉంటే సామరస్యంగా మాట్లాడి పరిష్కరించాలి. ఇలాంటి దాడులు హేయమైనవి. దాడికి పాల్పడిన వారిని గుర్తించి, ఈ విధమైన ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి”. డివిజన్ నాయకులు మీడియా స్వాతంత్ర్యం మరియు జర్నలిస్టుల భద్రత పరిరక్షణకు ప్రభుత్వ చర్యలు తగినంతగా ఉండాలని, ఇలాంటి ఘటనలను నిలువరాదు కచ్చితమైన చర్యలు అవసరమని డిమాండ్ చేశారు.





# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు సన్మానం

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 07 సెప్టెంబర్ 2025. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం, పాపయ్య పేట గ్రామంలో, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా,ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా సెప్టెంబర్ 5 న శిల్పకళా వేదిక,హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అవార్డు అందుకున్న లింగాల ప్రవీణ్ కుమార్ సతీమణి సునీత మేడంను శాలువతో సన్మానిం,చి పూల బొకేను అందజేసి అభినందనలు తెలిపారు . రాష్ట్ర స్థాయిలో అవార్డు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మొగిలి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి,కంచ ప్రభాకర్ పాపయ్య పేట గ్రామ పార్టీ అధ్యక్షులు, మహమ్మద్ అమిరుద్దీన్, మండలమైన టి సెల్ ప్రెసిడెంట్, ఉప్పరి కొమురయ్య, మేడి సాయి, కన్నం కుమారి, ఉండే భద్రయ్య ఉప్పరి నరసింహ స్వామి మొగ్రి వీరస్వామి, అన్న కొమురయ్య బహుత్ మహేందర్ అన్నబోయిన అనిల్ లింగాల సారంగం లింగాల రవీందర్ లింగాల సదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మల్లికార్జున కాలనీలో అభివృద్ధి కమిటీ ఎంపిక

అధ్యక్షుడిగా బర్మలి జంగయ్య ప్రధాన కార్యదర్శిగా మంచన్‌పల్లి రమేష్ గౌడ్శంషాబాద్, సెప్టెంబర్ 8 (ప్రజా గొంతుక):పట్టణంలోని పరిగి రోడ్డులో గల మల్లికార్జున కాలనీలో నూతన అభివృద్ధి కమిటీని కాలనీ వాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ఈ కమిటీ కృషి చేయనుంది. కొత్తగా ఎన్నుకోబడిన ఈ కమిటీ రెండు సంవత్సరాలపాటు పనిచేయనుంది.అధ్యక్షుడిగా బర్మలి జంగయ్య, ప్రధాన కార్యదర్శిగా మంచన్‌పల్లి రమేష్ గౌడ్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా ఆగిరు శ్రీనివాస్, పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, బెన్నూరి రాజేష్, గుర్రంపల్లి మల్లేష్, కోశాధికారిగా రఘు నాయక్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే కార్యదర్శులుగా పరమేశ్వర్ రెడ్డి, రమేష్ గౌడ్, మల్లారెడ్డి, హరీష్ ఎంపికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా సాయి కుమార్, మధుసుధన్ రెడ్డి, దొంతుల సురేష్, జగన్ ముదిరాజ్, వెంకటేష్, ప్రవీణ్ రెడ్డి, కావలి శ్రీనివాస్, గండి మహేష్, కొటేష్, నర్సింలు ఎన్నికవగా, సలహాదారులుగా బద్రప్ప, రామచంద్రాచారి, శేఖర్ గౌడ్, చెగురి రాఘవేందర్ గౌడ్, నిజలిగం, సంజీవ్ రెడ్డి, బలవంత్ రెడ్డి తదితరులు ఎంపికయ్యారు.ఆదివారం నాడు నూతనంగా ఎన్నికైన కమిటీ కార్యవర్గ సభ్యులను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.




# గణేష్ ఉత్సవ కమిటీలకు విరాళం అందజేత

వాకిటి అనంతరెడ్డి వలిగొండ సెప్టెంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో రామ్ నగర్ కాలనీ దగ్గర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ఐదు వేల రూపాయలు విరాళం అందజేసిన కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఆదివారం అందజేశారు అలాగే మండల పరిధిలోని అప్పిరెడ్డిపల్లి ఉత్సవ కమిటీకి 5000 రూపాయలు అలాగే మండల పరిధిలోని.అరూరు. గణేష్ ఉత్సవ కమిటీకి 5000 రూపాయలు అందజేశారు కార్యక్రమంలోమైసొల్ల.ప్రవీణ్ మరియు అలాగే ఆరూరు అప్పిరెడ్డిపల్లి గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అపరసంజీవనీ 108 అంబులెన్స్ సేవలు

108 నల్గొండ జిల్లా డివిజన్ అధికారి..... వై.మధు



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:సెప్టెంబర్:07రాత్రి సమయంలో మనకు ఏదైనా అనుకోని ఆపద ఎదురై ఆసుపత్రికివెళ్ళాలంటే ఎలాంటి సౌకర్యం ఉండదు. అలాంటి పరిస్థితుల్లో మన ప్రాణాలకేప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంటుంది. కానీ మనం ఇంట్లో నే ఉండి కేవలం 108అనే నెంబర్ కు ఉచితంగా ఫోన్ చేస్తే ఉచితంగా 108 అంబులెన్స్ మన దగ్గరకువచ్చి అంబులెన్స్ లోకి తీసుకుని వైద్య సదుపాయాలు కల్పించుకుంటూ దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళడం జరుగుతుంది.బాదితులు ఫోన్ చేసినప్పుడు హైదరాబాద్ లోని కాల్ సెంటర్ వారికివెళు తుంది. వాళ్ళు బాదితుని జి పి ఎస్ లొకేషన్ ప్రకారం వారి దగ్గర లోనిఅంబులెన్స్ వారికి సమాచారం ఇవ్వడం జరుగుతుంది. వెంటనే బాదితుని దగ్గరలోని అంబులెన్స్ వారు సంఘటన దగ్గరకు రావడం జరుగుతుంది.ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరిగినా లేదా ఎవరికి ఎటువంటి అత్యవసర పరిస్థితిఏర్పడిన మొట్టమొదటగా మనకు గుర్తుకు వచ్చే నెంబర్ 108. మనం కేవలం108 నెంబర్ ఫోన్ చేస్తే చాలు వెంటనే అంబులెన్స్ సంఘటన స్థలానికి వచ్చేసిఇబ్బంది ఉన్న వారిని అంబులెన్స్ లోనికి తీసుకుని వెంటనే ప్రథమ చికిత్స చేస్తూదగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళడం జరుగుతుంది.108.అంబులెన్స్ సేవలు 2006 సంవత్సరం లో సత్యం కంప్యూటర్స్ అదినేతరామలింగరాజు ప్రారంబించడం జరిగింది. ఈ సేవలు ప్రారంబించినఅనతికాలంలోనే అత్యంత ప్రాచుర్యం పొందడంతో అప్పటి ముఖ్యమంత్రిదివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 108 అంబులెన్స్ సేవలనుగుర్తించి ప్రభుత్వ పరిదిలోకి తీసుకోవాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వ ప్రైవేటు పార్ట్నర్ షిప్ (పి పి పి) అనే పద్ధతిని అమలు చేయడం జరిగింది. ఆ రకంగా 108అంబులెన్స్ సేవలను ప్రభుత్వం ప్రోత్సహించింది.2009 సంవత్సరం లో సత్యం కంప్యూటర్ సంస్థ దగ్గర నుండి ప్రభుత్వం జి వి కేఅనే కంపెనీ వారికి 108 అంబులెన్స్ సేవల నిర్వహణ భాద్యతలు ఇవ్వడం జరిగింది.2009 నుంచి 2014 వరకు జి వి కే యాజమాన్యం ఎలాంటి ఇబ్బందుల108 సేవలను నిర్వహించారు. 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతకూడా జి వి కే యాజమాన్యం వారే సేవలను నిర్వహించారు.అపరసంజీవనీప్రస్తుతం నల్గొండ జిల్లా లో దాదాపుగా మండలానికి ఒక అంబులెన్స్ చొప్పున 28అంబులెన్స్ లు నిత్యం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలనుఅందించడం జరుగుతుంది. దాదాపుగా రోజుకు 5 చొప్పున అంటే ప్రతి రోజు140 మందికి సేవలను అందించడం జరుగుతుంది. అంటే నెలకు దాదాపుగా4000 నుండి 5000 మంది వరకు సేవలను అందించడం జరుగుతుంది...ఇంతటి ప్రజాధరణ పొందిన ఈ 108 అంబులెన్స్ సేవలను ప్రభుత్వాలుప్రోత్సహిస్తూ ఇలాగే ఎప్పటికీ పేద ప్రజలకు సేవలు అందించాలని ఆశిద్దాం..




# నేడే ఛలో కందుకూర్..ఎర్ర గణేష్ మాదిగ

పెన్షన్ దారుల సన్నహాక మహాసభను విజయవంతం చేద్దాం మహేశ్వరం మండల్ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ పిలుపు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 07) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ మాట్లాడుతూ..మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 8వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు కందుకూరు నియోజకవర్గ కేంద్రంలో పెన్షన్ పెంచాలి, అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాహక మహాసభ విజయవంతం కోసం మహేశ్వరం మండలం, గట్టుపల్లి , కల్వకోల్ గ్రామలలో గ్రామపంచాయతీ ఆవరణ ముందు పెన్షన్ దారుల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ అధ్యక్షత వహించగా, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ మాదిగ పాల్గొని ప్రసంగించడం జరిగింది.పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి పెంచరు..? అడగాల్సిన వాళ్లు అడగరు.. ఇదెక్కడి అన్యాయం చేయూత పెన్షన్ 4వేలకు, వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి 22 నెలలు కావోస్తున్న ఇచ్చిన మాటను అమలు చేయకుండా పెన్షన్ దారులైన పేద వర్గాలకు ద్రోహం చేస్తున్నాడని ప్రకటన.పెన్షన్ పై ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నెరవేర్చకపోతే లక్షలాది మంది చేయూత పెన్షన్ దారులతో ప్రభుత్వంపై ప్రత్యేక్ష యుద్ధాన్ని కొనసాగిస్తామని, వారినీ 21 నెలలుగా మోసం చేస్తున్న వారికి పెన్షన్ దారుల శక్తి ఏంటో ఉద్యమ రూపంగానే చూపిస్తామని హెచ్చరిక.ఈ కార్యక్రమంలో గ్రామ పెన్షన్ దారులు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, మహేందర్ మాదిగ,గ్రామ పెన్షన్ దారుల పేర్లు: పెంజర్ల నరసింహ, శివరాజ గౌడ్, బక్కని సత్తయ్య, శాంశిరీ సునీల్, ఎర్ర యాదమ్మ, కొండని భూదేవి, పెంజర్ల సాయిలమ్మ, కటికే అండాలు భారీఎత్తున వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, పాల్గొన్నారు

# హాలియా మస్జిద్ ఏ ఆమీనా మరియు మస్జిద్ ఏ మునవ్వర లో విద్యార్థులకుస్టడీకాంపిటీషన్ప్రోగ్రాం



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:07నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ నందు విబి నగర్ మజీద్ ఏ ఆమినాలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు మరియు సాగర్ రోడ్డు మసీద్ ఏ మునవ్వరలో 15 మంది విద్యార్థులకు తాలిం లోకాంపిటేషన్ అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గెలిచిన విద్యార్థులకు ఫస్ట్ ప్రైజ్ సెకండ్ ప్రైస్ మరియు థర్డ్ ప్రైస్ సదర్ అజీమ్ సాబ్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అబ్దుల్ వహీద్ సాబ్ మరియు ఖదీర్ సాబ్ ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు



# పూజారి సాంబయ్య గౌడ్‌కు నివాళులర్పించినబీఎస్పీనాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి /పరకాల, సెప్టెంబర్ 7 :హనుమకొండ జిల్లా పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ పూజారి సాంబయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది. సమాజానికి అందించిన సేవలు, ప్రజల పట్ల ఆయన చూపిన అభిమానాన్ని గుర్తు చేసుకుంటూ ఆదివారం నిర్వహించిన వారి దశదిన కర్మ కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నియోజకవర్గ ఇన్చార్జి కర్రే రమేష్ హాజరయ్యారు.ఈకార్యక్రమంలో ఆయన సాంబయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కర్రి రమేష్ మాట్లాడుతూ, “సాంబయ్య గౌడ్ ప్రజల పట్ల ఎంతో ప్రేమ, సేవాభావంతో ముందుండేవారు. ఆయన వెళ్ళిపోవడం ప్రజలకు తీరని లోటు. ఆయన కుటుంబానికి మనస్ఫూర్తిగా సానుభూతి తెలియజేస్తున్నాం” అన్నారు.ఈకార్యక్రమానికి బొచ్చు చిన్ని కృష్ణ మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజలు హాజరై శ్రద్ధాంజలులు అర్పించారు. సాంబయ్య గౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రజాసేవలో ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. ఆయన సాధారణ వ్యక్తిగా ప్రారంభించి ప్రజా సేవలో నిలిచిన తీరును పలువురు కొనియాడారు.ఈకార్యక్రమం అనంతరం ఆయన జ్ఞాపకార్థం కొన్ని నిమిషాలు మౌనం పాటించి, ప్రజలకు ఆయన సేవలు ఆదర్శంగా నిలిచాయని తెలిపారు.



# రాక్ స్టార్ యూత్ గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

కోలాన్ గూడా గ్రామంలో.. లంబోధరుకి శోభాయాత్రలో ఆడపడుచుల సందడి రాక్ స్టార్ యూత్ గణపయ్య ఆశీస్సులు కొలన్ గూడ ప్రజాల అందరిపై ఉండాలి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 07) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొలనుగూడ గ్రామం లో రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ గణపతి స్వామి మండపంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నవరాత్రి పూజలు అందుకున్న గణపతి స్వామి నిమర్జనం వేడుకలు ఈ సందర్భంగా యువకులు ఆటపాటలతో గణపతి స్వామి ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో 2025 లడ్డు గ్రహిత, రసూరి జ్యోతి కరణ్ గౌరికల అనిత – బీరప్ప (మాజీ వార్డు మెంబర్)2025 విగ్రహ దాతలు కొంపల్లి సంధ్య-బాల్ రాజు 2024 లడ్డు గ్రహిత, గౌర మాధురి బీరప్ప 2025 లడ్డు దాతలు రాక్ స్టార్ యువజన సంఘం పి.ప్రశాంత్ గౌడ్, ఆర్.వేణుకుమార్, బి. శ్రీకాంత్,జి.శ్రీను,ఆర్ శ్రీధర్, బి.ప్రశాంత్,ఆర్.సాయికిరణ్,జి.అరవింద్, ఎస్డి.జమాల్బి.సాయిరెడ్డి,ఎ.శివకుమార్,ఎ.రఖీ గ్రామ గోరికెళ్ల బీరప్ప, రాసూరి కరణ్, గౌర బీరప్ప,పోతురాజు మహేష్ గౌడ్, కోడూరి జంగయ్య, గౌర శ్రీశైలం, బండ శ్రీసెల్లం,పోతురాజు యాదయ్య, పోతురాజు లక్ష్మయ్య, గౌర శేఖర్, రాసూరి శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి,పోతురాజు శేఖర్ గౌడ్,మదునూరి రావేంద్ర,రసూరి శ్రీను,బుడెడ్డ శ్రీశైలం,కోపెల్లి బాలూరాజ్,జ్యోతి. రసూల,అనూష. పోతురాజ్,రితిక రసూల,గిరిజ రసూల,లావణ్య గౌర,అనూష గౌర,మాధురి గౌర,అనూష పోతురాజ్,సబిత బుదిధ,పద్మ కోడూరి,శ్రీలత మధునూరి,మానస. గోరికలా,కేతమ్మ,. తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పంది వెంకట్రామిరెడ్డి

ఘన సన్మానం చేసిన సహ ఉద్యమకారులు %-% పలువురు నాయకులు పాల్గొనడంషాద్‌నగర్, సెప్టెంబర్ 7(ప్రజా గొంతుక)రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పంది వెంకట్రామిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యమకారులు ఆయనకు ఘన సన్మానం చేశారు.కార్యక్రమంలో జిల్లా బీసీ సేన ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, శేఖర్ గౌడ్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్యమకారి మేకల వెంకటేష్ మాట్లాడుతూ%ొ% “కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరు చేయలేని గుర్తింపును ఉద్యమకారులకు ఇచ్చింది. వెంకట్రామిరెడ్డికి ఈ పదవి రావడం ఆనందకరం. భవిష్యత్తులో ఉద్యమకారుల సంక్షేమానికి తగిన సహాయ సహకారాలు అందుతాయని విశ్వాసం ఉంది. ఈ అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం, మా ఎమ్మెల్యే శంకర్, ప్రతాప్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు” అని పేర్కొన్నారు.

# చామలేడు మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడిగా పగడాల దేవేందర్ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు..నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు మత్స్యకారుల సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడిగా చామలేడు గ్రామానికి చెందిన పగడాల దేవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం చామలేడు గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన మత్స్య సహకార సంఘం సొసైటీ సభ్యుల సమక్షంలో పగడాల దేవేందర్ ను చామలేడు మత్స్యకార సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కట్ట లింగయ్య (మేస్త్రి) ప్రధాన కార్యదర్శిగా కట్ట రామకృష్ణ, డైరెక్టర్లుగా చాడ యాదయ్య,చాడ శంకర్,కట్ట చందు,సంగెం గణేష్,పొగాకు శ్రీనివాస్, పర్సనబోయిన శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చామలేడు గ్రామపంచాయతీ పరిధిలో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన చామలేడు మత్స్యకారుల సంఘం నాయకులకు, పగడాల దేవేందర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చామలేడు మాజీ సర్పంచ్ చాడ చక్రవర్తి, వెలుగు యాదయ్య,కట్ట శ్రీశైలం,చాడ మల్లేశం, సంగెం సత్యనారాయణ,పొగాకు నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల కు. శివాజీ యూత్ గణనాథుని లడ్డుని కైవసం చేసుకున్న కళ్లెం విక్రం గౌడ్




తుక్కుగూడ కొత్త బస్టాప్ లోని శివాజీ యూత్ గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 07) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ లోని కొత్త బస్టాప్ లోని శివాజీ యూత్ గణనాథుని యొక్క లడ్డు వేలం పాటలో రెండు లక్షల రూపాయలకు లడ్డు నీకు కైవాసం చేసుకున్న కళ్లెం విక్రమ్ గౌడ్ మరియు కళ్లెం నాగేష్ గౌడ్ యొక్క వేలంపాటలో పాల్గొని లడ్డుని కైవసం చేసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో యూత్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం08 సెప్టెంబర్ 2025



# లడ్డు వేలం పాటలో రూ.18500/- పలికిన అక్కల్ చెడ గణపతి లడ్డు .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 07 సెప్టెంబర్ 2025. వేలంలో దక్కించుకున్న పడిదం అనిల్ లడ్డు లక్కీ డ్రా లో ముస్లిమ్ చిన్నారి అలైన కి గణపతి లడ్డు అనుగ్రహచింది ...చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో, గణపతి ఉత్సవాల సందర్భంగా, నవరాత్రి పూజలు అందుకున్న గణపతి. మహిళలు యువకుల కోలా హలం నడుమ నిమజ్జన కార్యక్రమం జరిగింది. నిర్వాహకులు చిన్నారులకు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, చిన్నారులు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన లడ్డు వేలంలో గ్రామానికి చెందిన పడిదం అనిల్ 18500/- రూపాయల కు దక్కించుకున్నారు..లక్కీ డ్రా లో ఇదే గ్రామానికి చెందిన ముస్లిం చిన్నారి మహమ్మద్ అలైనకి అనుగ్రహించింది.ఉత్సవ కమిటీ సభ్యులు వీరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గణపతి ఊరేగింపు లో ఉత్సవ కమిటీ సభ్యులు పులిశెరు రాజేందర్, ఒంటరి అశోక్, పడిదం అనిల్ ,కరెడ్ల శివ ,ఇస్లావత్ స్వామి నాయక్ ,పడిదం రాకేష్ , సురేష్ ,ఊశిల్ల రాజు , పెండ్యాల నగేష్ ,పడిదం సునీల్ , హరిక్రిష్ణ , ప్రశాంత్ ,పవన్ పెండ్యాల త్రినేశ్, బోనగిరి రాజు, గొడిశాల రాజు, ప్రసాద్, శ్రీకాంత్, సురేష్ మరియు యువతులు అనిత, అనూష ,సుప్రియ, రవళిక ,రవళి, కవిత , హేమలత, రజిని, ప్రవళిక ,రాజేశ్వరి, మౌనిక, త్రిష ,సంధ్య, సింధు ,ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గణనాథుల నిమజ్జనం

కాంగ్రెస్ ప్రభుత్వం, అధికార యంత్రాంగం, నిర్వాహకులకు ధన్యవాదాలు: కేఎల్ఆర్(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 07) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ సహా దేశవ్యాప్తంగా మహా గణపతుల నిమజ్జనాలు ప్రశాంతంగా ముగిశాయని కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.హైదరాబాద్ లో ఖైరతాబాద్, బాలాపూర్ గణేషులకు ప్రపంచస్థాయి విశిష్టత ఉండటం వల్ల... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా లోటుపాట్లు లేకుండా శోభాయాత్రకు పోలీసులు, అధికార యంత్రాంగం కృషి చేసిందని కొనియాడారు.రాష్ట్రవ్యాప్తంగా విఘ్నేశ్వరుల నిమజ్జనాలకు ప్రత్యేక నిఘా పెట్టి బందోబస్తు ఏర్పాట్లకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేశారు. స్వయంగా ట్యాంక్ బండ్ వద్ద గంగమ్మ ఒడికి చేరుతున్న లంబోదరుల రద్దీని పర్యవేక్షించారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.శోభాయాత్ర,



నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో చేసేందుకు సహకారించిన ప్రజలకు, పోలీసులు, ట్రాఫిక్, మున్సిపల్ సిబ్బంది, పలు అధికార యంత్రాంగాలకు కిచ్చెన్న కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో ఏ పండుగనైనా... ఐకమత్యంగా జరుపుకుని శాంతికి కృషి చేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి – విజ్ఞప్తి చేశారు.

# జై శ్రీరామ్ కాలనీ వినాయక లడ్డు వేలం ఉత్సాహం 66,500కి నవీన్ గౌడ్ కైవసం

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామం జై శ్రీరామ్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం తొమ్మిది రోజులుగా భక్తుల పూజలు అందుకుని,అందరి కోరికలు తీర్చిన అనంతరం గంగమ్మ తల్లి ఒడికి బయలుదేరే ముందు గణనాథుడి మహాప్రసాదం (లడ్డు)ను వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.లడ్డు వేలం వేదిక ఉత్సాహభరిత వాతావరణంతో మార్మోగి,భక్తులు హెూరాహెూరీగా



పోటీపడారు.ఈ సందర్భంగా దేవుడి ప్రసాదాన్ని తుకుగుడ్డ వాసులు,సీతారాములు గౌడ్ అల్లుడు పాశం నవీన్ గౌడ్ 66,500 రూపాయలకు కైవసం చేసుకున్నారు.వేలం పాటలో స్థానిక ప్రజలు,గ్రామ పెద్దలు,గౌరవ అతిథులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జై శ్రీరామ్ కాలనీ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహెూత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు,భక్తి గీతాలు,నృత్యాలు,హరతుల వాతావరణం భక్తులను ఆకట్టుకున్నాయి.భక్తి శ్రద్ధలతో జరిగిన లడ్డు వేలాల్లో పాల్గొన్న కుటుంబ సభ్యులందరికీ మహా గణనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కాలనీ ప్రజలు,కమిటీ సభ్యులు,వినాయక మండలి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# నేడు తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

వలిగొండ సెప్టెంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం యూరియాను కృత్రిమ కొరతను కొనసాగిస్తుందని కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్లో మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూరియాను రాష్ట్రానికి సరఫరా చేయాలని రైతాంగాన్ని ఆదుకోవాలని నేడు సోమవారం వలిగొండ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు వేయవలసిన సమయానికి ఎరువులు అందక పోవడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు కొంతమంది ఫెర్టిలైజర్ యజమానులు బ్లాక్లో యూరియాను అమ్ముకుంటూ లాభాలు పొందుతున్నారని వారి పైన వ్యవసాయ శాఖఅధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాలగోని సత్యనారాయణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ ఎలగందుల అంజయ్య పోలేపాక యాదయ్య బొడిగె సుదర్శన్ బాలగోని సత్యనారాయణ కట్ట యాదగిరి పులిపలుపుల మల్లేశం సుద్దాల సాయికుమార్ అంబటి అంజయ్య బత్తుల బిక్షపతి చేగురి పాపయ్య రాములు భీమ గాని.శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# పూర్వపు విద్యార్థులు గురువులకు ఘనంగా సన్మానం

గండీడ్ సెప్టెంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సల్కర్ పేట్ గ్రామంలో 1987-88 వ సంవత్సరం 7 వ తరగతి చదివిన బ్యాచ్ కి చెందిన పూర్వపు విద్యార్థులు.ఉమ్మడి గండీడ్ మండల పి.ఏ.సి.ఎస్ చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ మరియు అవంగ పురం కృష్ణారెడ్డి,అవంగపురం నాగిరెడ్డి, గిరమోని సుధాకర్ (సిద్దయ్య)గిరమోని వెంకట్ రాములు,పల్లె బాలకిష్ట రెడ్డి, రెడ్డిపల్లితమ పూర్వపు ఉపాధ్యాయులైన, రెడ్డిపల్లి గ్రామవాసులైన శ్రీ ముసలిగారి అనంతరెడ్డి దంపతులను రెడ్డిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి మెమొంటో అందజేయడం జరిగింది, మరియుప్రతాప్ రెడ్డి సార్ దంపతులను, కోస్గి లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి మెమొంటో అందించడం జరిగింది,మరియు గొల్లగడ్డ




గ్రామవాస్తవ్యలైన వి.బాల్ రెడ్డి సార్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి మెమొంటో అందజేయడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మర్యాద పూర్వకంగాకలిసి శాలువాలు కప్పి మెమొంటోలు అందజేయడం జరిగింది



# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట సెప్టెంబర్ 7 :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని 1999-2000 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన తమ తోటి స్నేహితుడు బాసని చంద్రప్రకాష్ తల్లి బాసని అహల్య ఇటీవల మృతి చెందగా మృతి చెందగా తమ చిన్ననాటి స్నేహితులు 11,000/- రూపాయలను అందజేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కందగట్ల సంతోష్ ,మార్త సుమన్ ,నల్లెల ఈదే%శీ%దర్, పోలబోయిన రాజేందర్, మాదారపు సూర్యప్రకాష్, మహమ్మద్ అంకుశావళి, మార్త శ్రీను, నాలికె బిక్షపతి మరియు బాసని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం గణనాథుని లడ్డుని కైవసం చేసుకున్న శ్రావణ్

గౌడ సంఘం గణనాయతుని..వేలంపాటలో.. ఒక లక్ష యాభై ఐదువేల రూపాయలకు కైవసం చేసుకున్న పల్సా శ్రావణ్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 07) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గౌడ సంఘం గణేష్ ని వద్ద వేలంపాటలో పల్సర్ శ్రావణ్ కీర్తిశేషులు మధుకర్ లడ్డు వేలం పాటలో ఒక లక్ష యాభై ఐదు వేల రూపాయలకు లడ్డుని కైవసం చేసుకున్న శ్రావణ్ గౌడ్ ఈ యొక్క కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



# వేద వ్యాస్ స్వచ్ఛంద సేవా సంస్థ గద్వాలనియోజకవర్గ కోఆర్డినేటర్గా

ఉమిత్యాల రాములు నియామకం,జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7 ( ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సరస్వతీ శిశు మందిర్ స్కూల్ ఆవరణ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా వేదవ్యాస్ స్వచ్ఛంద సేవా సంస్థ గద్వాల నియోజకవర్గం కోఆర్డినేటర్ గా..ఉమిత్యాల రాములు గారిని నియామకం చేస్తున్నామని సంస్థ యొక్క కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్ళడానికి కృషి చేస్తారని జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ కుమార్ తెలియపరిచారు.



# నల్గొండ చర్లపల్లి లో ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:07నల్గొండ చర్లపల్లి15వ వార్డులో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో06.09.2025 రోజున ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు నిర్వహించారుస్వామి వారి లడ్డు వేలంలో దొడ్డి నవీన్ 40,000 రూపాయలకు తీసుకోవడం జరిగినది,మరియు స్వామివారి పట్టు వస్త్రాల ను పిట్టల చంద్రశేఖర్ గౌతమి దంపతులు 4200 రూపాయలకు తీసుకోవడం జరిగినది మరియు,లక్ష్మీదేవి, గణపతి కుంకుమార్చన అమ్మవారి చీర,మరియు గాజులు, మరియు అమ్మవారి పటం!వీటిని,దొడ్డి కృష్ణ 5900, రూపాయలకు తీసుకోవడం జరిగినది





# నల్గొండ జిల్లా లో మొట్ట మొదటి తుర్కా కాషా ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ....

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:07 నల్గొండ జిల్లా అనుముల మండలం కాశి వారి గూడెంతుర్కా,కాశ జెండా ఆవిష్కరించడం జరిగినది,,తెలంగాణలో మొట్టమొదటి జెండా ఆవిష్కరించడం జరిగినదినల్గొండ జిల్లా తు ర్కా కాషా సంఘం ఉపాధ్యక్షుడు నాగుల్ మీరా గ్రామ పెద్దలు షేక్ చిన్న ఇమామ్ జిల్లా నల్గొండ జిల్లాలో ముఖ్య అతిథులుగా హాజరైన అబ్బర్ మౌలానా ముక్తిసాబ్ హాజరై జెండా ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో తుర్కకాషా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ఎక్స్ ఎంపీపీ కరీం పాషా ఎస్.కె షబ్బీర్ ఎస్.కె లతీఫ్ ఎస్ కె చిన్న ఇమామ్ ఎస్.కె లతీఫ్ ఎస్.కె లతీఫ్ ఎస్.కె రంజాన్ కాశి వారి గూడెం గ్రామ మైనార్టీలు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# భక్తి శ్రద్దలతో వినాయక నిమర్జనం.

ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి.గోరిగడ్డ తండాలో శ్రీ సిద్ధి వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు నిర్వహించినారు.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంగోరిగడ్డ తండాలో శ్రీ సిద్ధి వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తాండవాసులు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. గణపతి ఆశీస్సులతో తండా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరినారు.ఈ పూజలో మండల ఎస్ టి.సెల్ అధ్యక్షులు రాంచందర్ నాయక్ పాల్గొన్నారు.ముఖ్యంగా స్వామి వారి లడ్డును వేలం పాటలో విస్లావత్ శంకర్ తండ్రి మాణిక్య నాయక్ 1,01,001 రూపాయలకు సొంతం చేసుకొని స్వామి వారి కృపకు పాత్రులైనారు.తర్వాత స్వామి వారి నిమర్జనం కోలాటం,డ్యాన్స్ లతో అందరిని అలరించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, తండా వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ బిజినెస్ లీడర్ గా తానికొండ నాగేంద్ర రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 7/ కొత్తగూడెం : టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో సేవలందిస్తున్న తానికొండ నాగేంద్ర రెడ్డి తక్కువ కాలంలోనే అసాధారణ ప్రతిభ కనబరిచి చీఫ్ బిజినెస్ లీడర్ (సీబీఏ) స్థాయికి ఎదిగారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మొదటి సీబీఏ గా నిలిచిన ఆయన, ఇంతకుముందు వేలాది నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించి, తరువాత టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్‌లో కెరీర్ ప్రారంభించి ఇన్సూరెన్స్ రంగంలో కూడా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఇన్సూరెన్స్ ద్వారా వేల కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పిస్తున్నారు. కష్టపడి పనిచేసి నాయకత్వ నైపుణ్యాలను నిరూపించి, కస్టమర్ల విశ్వాసాన్ని గెలుచుకుని ఆయన నేడు ఈ ప్రతిష్టాత్మక ప్రమోషన్ సాధించారు. ఆయన విజయంపై కంపెనీ ఎంప్లాయీస్, తోటి లీడర్స్, అడ్వైజర్స్ త్వరలోనే పార్టనర్ కావాలని హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# రిజిస్టర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పెళ్లి రోజు వేడుకలు...



ఘనంగా కటికల శ్యామ్ శ్రావణి పెళ్లిరోజు వేడుకలు...ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర : రిజిస్టర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ ఆర్సి ఇంచార్జ్ కటికల శ్యామ్ శ్రావణి దంపతుల 7వ పెళ్లిరోజు వేడుకలను పట్టణంలోని అభిరామ్ టవర్స్ నందు గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు కోశాధికారి పల్లపోతు ప్రసాద్ రావు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రిజిస్టర్ ప్రెస్ క్లబ్ సభ్యులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ తరపున సభ్యులు అందరూ కలిసి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు (హెచ్ఎంటీవీ) రావిరాల శశి కుమార్(ఆంధ్రప్రభ రూరల్) కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు(వుదయం) ఉపాధ్యక్షులు సుంకర సీతారామ్(సూర్య పేపర్),సహాయ కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసరావు (ప్రజా పాలన) దుబ్బాసి రాజేష్(జర్నలిస్ట్ టీవీ) ప్రచార కార్యదర్శిలు వేముల నవీన్ కుమార్(తెలుగు ప్రభ) కమిటీ సభ్యులు కోన నరసింహారావు (ప్రెస్ మీడియా ఇంగ్లీష్ పేపర్) దేవిశెట్టి కృష్ణ (సూర్య రూరల్) రవిచంద్ర (దక్ష) తదితరులు పాల్గొన్నారు.

# దుప్పల్లి.కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలుగా బొమ్మగానిమంగమ్మ.



వలిగొండ సెప్టెంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని దుప్పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలుగా బొమ్మగాని మంగమను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ నియామక పత్రం ఆదివారం అందజేశారు అలాగే ప్రధాన కార్యదర్శిగా పలసం లావణ్య ఉపాధ్యక్షురాలుగా ఎర్ర లక్ష్మి సహాయ కార్యదర్శిగా ఎర్ర నరసమ్మలను ప్రకటించారుఈసందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ మండల నాయకులు గ్రామ శాఖ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు

# ఈ నెల 9న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి




సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ పిలుపు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండల కేంద్రంలో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జాంగిర్ హాజరై మాట్లాడుతూ ఈనెల 9న భువనగిరిలోని దివ్య ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రజా సదస్సు ను జయప్రదం చేయాలని కోరుతూ చౌటుప్పల్ మండలంలోని మండల పార్టీ నాయకత్వం మండల ప్రజా సంఘాల నాయకులు శాఖా కార్యదర్శులు గ్రామ కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనిఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా జాంగిర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం లో జాకిర్దారులకు భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన గెరిల్లా పోరాటమని బానిసత్వంలో మగ్గుతున్న రైతాంగాన్ని, ప్రజలను ఐక్యం చేసి దాదాపు మూడు వేల గ్రామాలను విముక్తి చేసి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన మహోన్నత పోరాటమని అన్నారు తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న కాలంలో భూస్వాములకు జాకీర్దారులకు అనుకూలంగా ఉండి సాయుధ పోరాటానికి వ్యతిరేకంగా పనిచేసిన ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ బిజెపి ఇప్పుడు ఓట్ల కోసం ఈ పోరాటాన్ని మతాల మధ్య ఘర్షణగా చిత్రీకరిస్తున్నారని బిజెపి ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు వాస్తవాలను వక్రీకరిస్తున్న బిజెపి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని ప్రజల మధ్యకు తీసుకు వెళ్లడం కోసమే సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 9న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ప్రజా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యకమ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి మండల కార్యదర్శి గంగాదేవి సైదులు జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ బోయ యాదయ్య మండల కమిటీ సభ్యులు పొట్ట శీను బోదాస్ వెంకటేశం జక్కిడి దేవేందర్ రెడ్డి మీసాల శీను ఎలమల సంజీవ చెరుకు లక్ష్మమ్మ శాఖ కార్యదర్శులు కొంతం శ్రీనివాస్ రెడ్డి జక్కిడి రమణారెడ్డిగుండ్ల మహేష్ రత్నం శ్రీకాంత్ నేరేడు మహేష్ బాలగోని బాలరాజు జంగయ్య పలసం శంకరయ్య కంచర్ల రాజు బాలం నరేష్ ఎల్లయ్య శంకరయ్య బాలరాజు పెంటా రెడ్డి అంజయ్య జక్కిడి బాల్ రెడ్డి బద్దం అంజయ్య శేఖర్ డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి మొదటి వుడ్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్





ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్థానిక స్వర్ణ భారతి పాఠశాలలో తేదీ.28-08-2025 నుండి తేదీ. 31-08-2025 వరకు జరిగిన డిఈఓ తెలంగాణ రాష్ట్ర స్థాయి వుడ్ బాల్ టోర్నమెంట్లో వివిధ జిల్లాల నుండి సుమారుగా 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ వుడ్ బాల్ టోర్నమెంట్లో సింగిల్,డబుల్ త్రిబుల్ ,మిక్స్- డబుల్ మరియు టీం -ఈవెంట్ల లో పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ టోర్నమెంట్లో సబ్ జూనియర్ సింగిల్ బాలురు విభాగంలో ఫైనల్ కు చేరిన రంగారెడ్డి జిల్లా వి/ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు పోరా -హెూరుగా పోరాడి రంగారెడ్డి జిల్లా బంగారు పథకాన్ని కైవసం చేసుకుంది టీం ఈవెంట్ సబ్- జూనియర్ బాలుర విభాగంలో ఫైనల్ కు చేరిన నల్గొండ జిల్లా వి/ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా పోరా -హెూరీగా పోరాడి నల్గొండ జిల్లా బంగారు పతాకాన్ని కైవసం చేసుకుంది.సబ్ -జూనియర్ బాలికల సింగిల్ విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వి/ఎస్ వికారాబాద్ జిల్లా ఫైనల్ లో తలపడి చివరగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంగారు పతాకాన్ని కైవసం చేసుకుంది.అలాగేల్ మిక్స్ - డబుల్ విభాగంలో నల్గొండ జిల్లా వి/ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లు ఫైనల్ కు చేరి ఉత్తమ ప్రతిభ కనబరిచిన నల్గొండ జిల్లా బంగారు పతాకాన్ని కైవసం చేసుకుంది.అలాగే సీనియర్ బాలుర విభాగంలో వరంగల్ జిల్లా వి/ఎస్ రంగారెడ్డ జిల్లా లు ఫైనల్ లో హెూరా హెూరీగా పోరాడి న రంగారెడ్డి జిల్లా బంగారు పతాకాన్ని కైవసం చేసుకుంది.సీనియర్ బారుల డబుల్ -విభాగంలో ఫైనల్ కు చేరిన వికారాబాద్ జిల్లా వి/ఎస్ రంగారెడ్డి జిల్లా లు తలపడి చివరగా వికారాబాద్ జిల్లా బంగారు పథకాన్ని కైవసం చేసుకుంది.టీం ఈవెంట్.సీనియర్ బాలుర- విభాగంలో రంగారెడ్డి జిల్లా వి/ఎస్ మేడ్చల్ జిల్లా లు ఫైనల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రంగారెడ్డి జిల్లా బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. సీనియర్ బాలికల సింగిల్ - విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వి/ఎస్ వికారాబాద్ జిల్లా ఫైనల్ కు చేరి హెూరా- హెూరీగా పోరాడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంగారు బ్ పతాకాన్ని కైవసం చేసుకుంది.చివరగాఓవరాల్ ఛాంపియన్షిప్ మొదటి స్థానాన్ని రంగారెడ్డి జిల్లా, రెండవ స్థానాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మూడవ స్థానాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా,నల్గొండ జిల్లా లు నిలిచాయి.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వుడ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి. కె.ఆదర్శ్ తెలంగాణ రాష్ట్ర వుడ్ బాల్ అసోసియేషన్ కో ఆర్డినేటర్.ఎం.డి. రహమత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వుడ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి.సి. హెచ్.ఫణి కుమార్ వుడ్ బాల్ మహిళా సీనియర్ కోచ్ సి. హెచ్. అనూష నల్గొండ జిల్లా వుడ్ బాల్ అసోసియేషన్. ఇంచార్జ్. పాలకురి.గణేష్ యాదాద్రి భువనగిరి జిల్లా వుడ్ బాల్ అసోసియేషన్. ఇంచార్జ్. సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి




టిపి టి ఎల్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఏ,విజయ్ కుమార్టి పి టి ఎల్ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానంప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 7) సూర్యాపేట: ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రైవేటు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ఇచ్చిన హామీలను అమలు చేసి, ప్రైవేట్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రైవేట్ ఉపాధ్యాయుల కు గౌరవ సన్మాన సభ జరిగింది. ఈ జిల్లా సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ %-% ప్రైవేట్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారికి హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని సంక్షేమ పథకాలలో వారికి కూడా ఉపాధ్యాయ కూడా రిజర్వేషన్ కల్పించాలనిప్రైవేటు ఉపాధ్యాయ ల వారి సేవలను ప్రభుత్వం గుర్తించి గౌరవ బహుమతులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి. పూలన్ మాట్లాడుతూ "ప్రైవేట్ ఉపాధ్యాయులు విద్యారంగానికి నాణ్యమైన సేవలు అందించాలి, విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని అన్నారు.టిపిటిఎల్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసరావు మాట్లాడుతూ ఈ సన్మాన సభకు జిల్లా వ్యాగా. ఎంపికైన సీనియర్ ఉపాధ్యాయులు 92 మందిని జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ ఉపాధ్యాయులను గౌరవించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరింత విద్యారంగానికి సేవలందించాలని వారు అన్నారు..కార్యక్రమాలో టిపిటిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జె,నర్సింహరావు. అమ్మ హాస్పిటల్ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు కె. విజయ్‌కుమార్, సోమరాజు గౌరవ అధ్యక్షులు, ఎం.డి. జానయ్య సహాయ కార్యదర్శి, ఎం. వీరయ్య, నాగమణి, రమేష్, కిరణ్ శేఖర్., వెంకన్న రాజశేఖర్ కృష్ణ శ్రీశైలం. శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం08 సెప్టెంబర్ 2025

# ఉపాధ్యాయుల జాతి నిర్మాతలు...



రోటరీ జిల్లా గవర్నర్ ఎస్. వి. రామ్ ప్రసాద్. ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 7 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, సమాజం సరియైన దారిలో ఉండాలంటే ఉపాధ్యాయులే బాధ్యత తీసుకోవాలని రోటరీ జిల్లా గవర్నర్ ఎస్. వి. రామ్ ప్రసాద్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని "ఇండియన్ మెడికల్ అసోసియేషన్" హాల్ లో జరిగిన "నేషన్ బిల్డర్ అవార్డు" ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రోటరీ ముఖ్యంగా శాంతి సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేయడమే కాక, ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలనకి కృషి చేస్తుందని అన్నారు. రోటరీ కార్యక్రమాల్లో భాగంగా విద్య, పర్యావరణ పరిరక్షణ, మాతా శిశు ఆరోగ్య పరిరక్షణ, మహిళా సాధికారత, సమాజ అభివృద్ధి వంటి రంగాలలో పనిచేస్తూ దాదాపు 220 దేశాలలో విస్తరించి ఉన్న అతిపెద్ద సేవా సంస్థ అని, ఇటువంటి సంస్థ నుండి నేషన్ బిల్డర్ అవార్డు పొందటం ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణం అని సూచించారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంతో సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హాజరైన మరో అతిథి పూర్వ జిల్లా గవర్నర్ జె. అబ్రహం మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం 36 సంవత్సరాల చరిత్ర కలిగిన క్లబ్ అని రాష్ట్రంలోనే మొట్టమొదటి లింబ్ సెంటర్ ను ఏర్పాటు చేసిన క్లబ్ అని ఈ క్లబ్ ద్వారా ఎన్నో వేల సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని డిగ్రీ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల నుండి అత్యుత్తమ సేవలందించిన 15 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సత్కరించారు. ఇదే కార్యక్రమంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన నలుగురు వ్యక్తులకు కూడా ఒకేషనల్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు జక్కుల రవికుమార్ , ప్రధాన కార్యదర్శి ఎస్. చలపతిరావు, రోటరీ వోకేషనల్ డైరెక్టర్ పి. సుజాత, క్లబ్ ట్రైనర్ ఉండేటి ఆనందకుమార్, సీనియర్ రోటరీ సభ్యులు అంకం పాపయ్య, రోటరీ సభ్యులు నాగరాజశేఖర్, ప్రసన్నకుమార్, పి. వెంకట్రామయ్య, పాతూరి. దుర్గారాణి, పోసాని. అరుణ, సిరిమళ్ళ. సత్యనారాయణ, పగడాల. సుధారాణి, అవార్డు గ్రహీతలైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వారి బంధుమిత్రులు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యలను గుర్తించి పరిష్కరంకోసం కృషి చేయాలి

8న జరిగే కలెక్టర్ కార్యాలయం ధర్నాకు తరలిరావాలిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 7/ కొత్తగూడెం : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారానికి కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని, అవసరమైతే ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో ఆదివారం జరిగిన సిపిఐ లక్ష్మీదేవిపల్లి మండల సమితి సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హరి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిస్కారంకోసం స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు నిరంతరం కృషి చేస్తున్నారని, మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, పోడు భూముల సమస్య, ఫారెస్టు అధికారుల దాడులు తదితర డిమాండ్ల పరిస్కారంకోసం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జరగనున్న కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పార్టీలకతీతంగా జిల్లా నలుమూలల నుంచి వ్యవసాయ కార్మికులు, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. 9న కొత్తగూడెం క్లబ్బులో సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్మరణ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో మండల నాయకులు దీటి లక్ష్మి పతి, కె రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, నూనావత్ గోవిందు, కంటెం శ్రీనివాసరావు, శాపావత్ రవి, కళ్లెం పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# పున్నమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మన్నే వెంకట్ రావు భార్య పున్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పంభి సాంబశివరావు వారి కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ తమ పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారికి ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్( గ్రామీణ వైద్యులు ) బొగ్గుల సత్యనారాయణ రెడ్డి శ్రీనివాసరావు మోహన్ రావు అఖిల్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# సొంత ఖర్చుతో రోడ్డుకు మరమ్మతులు చేయించిన

14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పంతంగి దశరథ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 7)సూర్యాపేట: అధ్వానంగా మారిన రోడ్డుకు సొంత ఖర్చుతో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పంతంగి దశరథ గౌడ్ మరమ్మతు చేయించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 14వ వార్డు వినాయక నగర్ కాలనీలో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. వర్షాలు కురవడంతో ఉన్న రోడ్లు గడ్డ మట్టితో నిండిపోయి, లోతైన గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డులో వెళ్లే ప్రయాణికులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి దశరద కు తెలియజేయడంతో వెంటనే పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోతం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ ఆదేశాల మేరకు స్థానిక వార్డు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో తన సొంత ఖర్చుతో మరమ్మతులు చేపడుతున్నానని తెలిపారు. గుంతలమయమైన రోడ్లపై నిత్యం జరుగుతున్న ప్రమాదాలు నిరోధించడానికి రహదారి గుంతలను మట్టితో పూడ్చి మరమ్మతులు చేసినట్లు చెప్పారు. ప్రజల సమస్యల పట్ల సున్నితంగా స్పందిచి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వినాయక నగర్ కాలనీ వాసులు, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపల్లి సృజన్, వరిపల్లి లక్ష్మయ్య, రత్నావత్ నాగరాజు, జాటోత్ రాజేష్ నాయక్, కాలనీవాసులు సామ ఇంద్రారెడ్డి, పాపయ్య, పిన్నాని నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న గంగం సతీష్ రెడ్డి...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ వీర గౌడ్ మనవడు హన్సిత్ విహాన్ గౌడ్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ,ఆ సిద్దేశ్వరుడి కృప బాబు పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ సందర్భంగా చల్లా శ్రీనివాస్ రెడ్డి, జంగిటి విద్యనాథ్, పులిగిల్ల పూర్ణచందర్, దూడల కనకయ్య గౌడ్, మూషిని రాజు, గుర్రపు బాలరాజు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థులు గురువులకు ఘనంగా సన్మానం




గండీడ్ సెప్టెంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సల్కర్ పేట్ గ్రామంలో 1987-88 వ సంవత్సరం 7 వ తరగతి చదివిన బ్యాచ్ కి చెందిన పూర్వపు విద్యార్థులు. ఉమ్మడి గండీడ్ మండల పి.ఏ.సి.ఎస్ చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ మరియు అవంగ పురం కృష్ణారెడ్డి,అవంగపురం నాగిరెడ్డి, గిరమోని సుధాకర్ (సిద్దయ్య)గిరమోని వెంకట్ రాములు,పల్లె బాలకిష్ట రెడ్డి, రెడ్డిపల్లితమ పూర్వపు ఉపాధ్యాయులైన, రెడ్డిపల్లి గ్రామవాసులైన శ్రీ ముసలిగారి అనంతరెడ్డి దంపతులను రెడ్డిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి మెమొంటో అందజేయడం జరిగింది, మరియుప్రతాప్ రెడ్డి సార్ దంపతులను, కోస్గి లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి మెమొంటో అందించడం జరిగింది,మరియు గొల్లగడ్డ గ్రామవాస్తవ్యలైన వి.బాల్ రెడ్డి సార్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి మెమొంటో అందజేయడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మర్యాద పూర్వకంగాకలిసి శాలువాలు కప్పి మెమొంటోలు అందజేయడం జరిగింది

# మల్కాజి రవి, వరలక్ష్మి కుటుంబం కైవసంచేసుకున్నబ్రందావన్‌లడ్డూలు

లడ్డు వేలంలో 50 వేల మార్కు దాటిన తొలి సందర్భంమన సాక్షి గొంతుక, శంషాబాద్:బ్రందావన్ టౌన్‌షిప్‌లో గణేశుని నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల కోలాహలంతో వేదిక సందడిగా మారింది. ఈ సందర్భంగా జరిగిన లడ్డు వేలంలో మొదటి లడ్డును మల్కాజి రవి అక్షరాల రూ.42 వేలకే దక్కించుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా వరలక్ష్మి కుటుంబం లడ్డును కైవసం చేసుకుంటూ వస్తుండగా, ఈసారి కూడా అదే కుటుంబం రెండో లడ్డును అక్షరాల రూ.50 వేలకే దక్కించుకోవడం విశేషం. ఈ 50 వేలు దాటిన మొత్తం బ్రందావన్ టౌన్‌షిప్‌లో ఇదే మొదటిసారి కావడం గణనీయమైన విషయం. గణేశ్ కమిటీ సభ్యులు, టౌన్‌షిప్ అసోసియేషన్ పెద్దలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.రెండు లడ్డులను దక్కించుకున్న కుటుంబాలపై భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రందావన్ టౌన్‌షిప్ గణేశ్ కమిటీ, టౌన్‌షిప్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆశ్రమం లో పండ్ల, బ్రెడ్, బిస్కయిట్స్ ల పంపిణీ



ప్రజా గొంతుక జనగామమీలాద్ ఉన్ నబి ( మాహమ్మద్ ప్రవక్త జన్మదిన) సందర్భంగా మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ..వారం రోజులు పాటు ..అనగా 5/9/2025 నుండి 14/9/2025 వరకు మిలాద్ వేడుకలు జరుపుకుంటున్నారు.. అందులో భాగంగా ఈ రోజు అనగా 7/9/2025 ఆదివారం రోజు పశర్మట్ల లో ఉన్న చిన్న పిల్లల ఆశ్రమం లో పిల్లలకు గుండ్ల గడ్డయూత్ వారి సహకారం తో పండ్లు, బ్రెడ్, బిస్కయిట్స్ లు పంపిణీ చేశారు.. అనంతరం మిలాద్ సోషల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరం నుండి మొహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నాము అని అందులో భాగంగా పిల్లల తో సరదా మాట్లాడుతూ వారిలో ఒక్కరిగా గడిపారు... ఇలాంటి సేవ కార్యక్రమలు ఈ వారం రోజుల ఉంటాయి అని చివరి రోజు అనగా 14 /9/2025 రోజు భారీ ర్యాలీ తో వేడుకలను ముగిస్తాము అని తెలిగజేశారు....ఈ కార్యక్రమంలో మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఎండి అన్వర్, ఎక్బల్, హమీద్ ,అక్బర్, బాసిద్, మోహిన్, సుమేర్, మెయిజ్, యాకుబ్, సల్మాన్, ఇమ్రాన్, జమాల్, అశు, రమీజ్, జుబేర్ పాల్గొన్నారు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## బై బై గణేశా వచ్చే సంవత్సరం మళ్లీ కలుద్దాం



ప్రజా గొంతుక:శంషాబాద్ మండలం తొండుపల్లిలో వినాయక నిమజ్జనం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామం మొత్తం జాతర వాతావరణం సంతరించుకుంది. ఈ వేడుకలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా తోడుపల్లి శివ శంభో యూత్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని, తొండుపల్లి యువత ఎంతో చక్కగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అశోక్ యాదవ్, కమల్, శ్రీనివాస్ నాయక్, రాజేందర్ యాదవ్, వెంకటేష్, నవీన్ గౌడ్‌తో పాటు శివ శంభో యూత్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని నిమజ్జనం విజయవంతం చేశారు

## రాళ్లగూడలో లడ్డు సవాల్ 4.15 లక్షలకు



శంషాబాద్: ప్రజా గొంతుకశంషాబాద్ రాళ్లగూడలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లడ్డు సవాల్ అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల ఉత్సాహం నిండిన ఈ వేలంలో లడ్డు అక్షరాల రూ. 4.15 లక్షలకు అమ్ముడైంది. ఈ లడ్డును జైభవాని నగర్, యాదవ్ కాలనీకి చెందిన గోల్లపల్లి ప్రభాకర్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గోల్లపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ"గణపతి బప్పా ఆశీర్వాదం ఎల్లప్పుడూ మా కుటుంబంపై ఉండాలని కోరుకుంటున్నాను. ఇంతటి ధరకు లడ్డును దక్కించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్సవాల్లో పాలుపంచుకుంటూ గణేశుని కృపకు పాత్రులమవుతాం" అని అన్నారు. అలాగే యువకులు మాట్లాడుతూ%ొ% "లడ్డు సవాల్‌లో ప్రజల ఉత్సాహం చూసి చాలా ఆనందంగా ఉంది. ఇంత పెద్ద మొత్తానికి లడ్డు అమ్ముడవడం మా కాలనీకి గౌరవం. ఇలాంటి కార్యక్రమాలు యువతలో భక్తి, సేవా భావాలను పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని మరింత జాతర వాతావరణంలో కొనసాగించారు.

## మెప్పించిన కథక్,కూచిపూడి నృత్య ప్రదర్శనలు



శేరిలింగంపల్లి,ప్రతినిది,సెప్టెంబర్ 07 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్క ృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కథక్ కూచిపూడి న ృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. కుమారి లక్ష్మి విశ్వనాథన్ తన కథక్ న ృత్య ప్రదర్శనలో దుర్గ స్తుతి, తీన్తాల్, దర్బార్ తరాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. భవాని న ృత్యాంజలి కళాక్షేత్రం గురువు తొండపు భవాని శిష్య బ ృందం ప్రదర్శించిన కూచిపూడి న ృత్య ప్రదర్శనలో దశావతారం, బ ృందావనం, ఆనంద నర్తన గణపతి, బ్రహ్మాంజలి, ముద్దుగారే యశోద, పలుకే బంగారమాయెనా, మూషిక వాహన, పుష్పాంజలి, భావములోన, నారాయణతే , ఏకదంతాయ అంశాలను నందిత, అద్విక, ధరణి, ప్రఫుల్ల, సాత్విక, ఖ్యాతి, లాస్య, హేమాన్య, పల్లవి, షణ్ముఖి, శివాని, శ్రేష' మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## దివ్య శ్రీ శక్తి అపార్ట్మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్



శేర్లింగంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 07 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో నీ దివ్య శ్రీ శక్తి అపార్ట్మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో భాగంగా వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ బహుమతులు అందజేశారు. ఈ సందరరేగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, సామాజిక బంధాలు బలపరచడం, సమాన అవకాశాలు కల్పించడం వంటి అనేక సామాజిక ప్రయోజనాలు అందిస్తాయని అన్నారు. క్రీడా ఈవెంట్‌లు ప్రజలను ఏకతాటిపైకి తీసుకురాగలవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్య శ్రీ శక్తి అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్ , రాధాకిషన్,సురేంద్ర, మోహన్, ఉమాశంకర్, సుబ్బారావు, బాలాజీ వర్మ, శశి, రాజేష్, ధనుంజయ్, విజయ క ృష?, ప్రతిక్, అపార్ట్మెంట్స్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకం కావాలి



శేరిలింగంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 07 (ప్రజాగొంతుక) : తెలంగాణ రాష్ట్రంలో బీసీలందరూ ఏకమై ఒకే నినాదంతో ముందుకు రావాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,ఆర్ క ృష?య్య తనయుడు డాక్టర్ అరుణ్ లు అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నిరూస బ్యాంక్వెట్ హాల్ లో బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరిరామచందర్ యాదవ్ అధ్యక్షతన బీసీ కులాల, బీసీ సంఘాల ఐక్యవేదిక సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,ఆర్ క ృష?య్య తనయుడు డాక్టర్ అరుణ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. 80 శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా తీవ్రమైన అన్యాయం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గత పాలకుల బీసీల పట్ల వహించిన నిర్లక్ష్యం వలన బీసీలకు నష్టం జరిగిందని, ఒక గొప్ప సంకల్పం తో పోరాడి క ృషి చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చిన ఘనత సీఎం కు చెందుతుందని తెలిపారు. అందులో భాగంగా బీసీలకు వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే తెలంగాణ రాష్ట్రంలోని బీసీలందరూ ఏకమై ఒకే నినాదంతో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, ఆర్ క ృష?య్య తనయుడు డాక్టర్ అరుణ్, ఓ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్ గారు, మహిపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సైదులు యాదవ్, వెంకటేష్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.